ఆదివారం
SUNDAY
11-10-2026

సంపుటి (Volume):2 || సంచిక: (Issue): 103

జగిత్యాల
JAGITIAL
||
పేజీలు: (PAGES):12
వెల (PRICE): 2.00

Circulated to Telangana
Published from Jagitial

PRGI REGD NO: TGTEL/25/A1385

www.evarthalu.com

నేటి ఈవార్తలు

EVARTHALU

దినపత్రిక



ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు

అరచేతిలో ఈవార్తలు దినపత్రిక
స్కాన్ చేయండి..
ఆండ్రాయిడ్ యాప్
డౌన్‌లోడ్ చేసుకోండి..
GET IT ON Google Play

VANGS
GLOBAL TECHNOLOGIES LLP

ePaper Pro
దసరా శుభాకాంక్షలు

DASARA SPECIAL OFFER

Launch Your Cloud-Hosted ePaper Today

Powering modern newsrooms with AI-powered image extraction & multi-language support

20% OFF ON EVERY PLAN

NEWS ONLY website · web stories · breaking news

SAVE 20%
Standard 5 GB · 5 users
✓ Automatic PDF extraction
✓ Custom domain & push alerts
✓ Web stories, gallery, headlines
✓ Country & device-wise views
~~₹8,124~~ ₹6,499
20% OFF · SAVE ₹1,625 / YEAR

SAVE 20%
Expanded 10 GB · 10 users
✓ Android app + configuration
✓ WhatsApp & email support
✓ Theme builder & ID card design
✓ Web stories, gallery, headlines
~~₹12,499~~ ₹9,999
20% OFF · SAVE ₹2,500 / YEAR

SAVE 20%
Full Press 15 GB · 30 users
✓ Android app + configuration
✓ WhatsApp & email support
✓ Theme builder & ID card design
✓ Web stories, gallery, headlines
~~₹16,249~~ ₹12,999
20% OFF · SAVE ₹3,250 / YEAR

ePAPER ONLY PDF to interactive ePaper

SAVE 20%
Standard 5 GB · 5 users
✓ Automatic PDF extraction
✓ Custom domain & push alerts
✓ Unlimited pageviews & SEO
✓ Country & device-wise views
~~₹9,999~~ ₹7,999
20% OFF · SAVE ₹2,000 / YEAR

SAVE 20%
Expanded 10 GB · 10 users
✓ WhatsApp & email support
✓ Drag & drop theme builder
✓ Employee ID card design
✓ Custom domain & push alerts
~~₹14,999~~ ₹11,999
20% OFF · SAVE ₹3,000 / YEAR

SAVE 20%
Full Press 15 GB · 30 users
✓ Android app + configuration
✓ WhatsApp & email support
✓ Theme builder & ID card design
✓ Custom domain & push alerts
~~₹19,999~~ ₹15,999
20% OFF · SAVE ₹4,000 / YEAR

NEWS + ePAPER the complete digital newspaper

SAVE 20%
Standard 5 GB · 5 users
✓ Automatic PDF extraction
✓ Custom domain & push alerts
✓ Web stories, gallery, headlines
✓ Country & device-wise views
~~₹17,499~~ ₹13,999
20% OFF · SAVE ₹3,500 / YEAR

SAVE 20%
Expanded 10 GB · 10 users
✓ Android app + configuration
✓ WhatsApp & email support
✓ Theme builder & ID card design
✓ Web stories, gallery, headlines
~~₹22,499~~ ₹17,999
20% OFF · SAVE ₹4,500 / YEAR

BEST VALUE
Full Press 15 GB · 30 users
✓ Android app + configuration
✓ WhatsApp & email support
✓ Theme builder & ID card design
✓ Web stories, gallery, headlines
~~₹32,499~~ ₹25,999
20% OFF · SAVE ₹6,500 / YEAR

PLATFORM HIGHLIGHTS

- Smart AI image extraction
- AdSense & sponsor ad slots
- Custom domain + auto SSL
- One-click publishing
- WhatsApp sharing
- AI tagging & SEO tags
- Real-time analytics
- AWS cloud · daily backups
- YouTube video embedding

Try free for 12 days

No credit card required · Turn your print edition into a digital publication

CALL / WHATSAPP
+91 7675087378

EMAIL
hr@vangstechnologies.com

WEBSITE
www.vangstechnologies.com

SCAN TO VISIT OUR WEBSITE

SCAN TO CALL +91 7675087378



మనసుకూ కావాలి ఆరోగ్య భరోసా!

మనిషి ఆరోగ్యం అంటే శారీరక దృఢత్వమే కాదు, మానసిక ప్రశాంతత కూడా! అయితే నేటి ఉరుకుల పరుగుల జీవితంలో శరీర ఆరోగ్యంపై చూపిస్తున్న శ్రద్ధలో కొంతైనా మానసిక ఆరోగ్యంపై చూపడం లేదు. పని ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, ఒంటరితనం, సామాజిక మాధ్యమాల ప్రభావం.. ఇలా అనేక కారణాలు మనసును కుంగదీస్తున్నాయి. మానసిక సమస్యలను బలహీనతగా భావించడం, ఇతరులేమనుకుంటారోననే భయంతో వాటిని దాచిపెట్టడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తున్నాయి. మానసిక ఆరోగ్యం దెబ్బతింటే ఆ ప్రభావం వ్యక్తికే పరిమితం కాదు. నిద్రలేమి, ఏకాగ్రత లోపం, చిరాకు, నిరాశ, పనిపై ఆసక్తి తగ్గడం వంటి సమస్యలు ఎదురవుతాయి. దీర్ఘకాలికంగా కొనసాగితే కుటుంబ సంబంధాలు దెబ్బతినడం, చదువు లేదా ఉద్యోగంలో వెనుకబడటం, వ్యసనాల వైపు మళ్లడం వంటి పరిణామాలు చోటుచేసుకోవచ్చు. తీవ్రమైన సందర్భాల్లో ఆత్మహాని ఆలోచనలూ రావచ్చు. అందుకే మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం. అయితే ప్రతి మానసిక ఇబ్బందీ మానసిక వ్యాధి కాదు. సమస్య తీవ్రతను గుర్తించి తగిన సహాయం పొందడం ముఖ్యం. మానసిక ఆరోగ్య పరిరక్షణ వ్యక్తిగత బాధ్యతతో పాటు కుటుంబ, సామాజిక బాధ్యత కూడా. క్రమబద్ధమైన నిద్ర, వ్యాయామం, సమతుల ఆహారం, తగిన విశ్రాంతి, స్నేహితులు--కుటుంబ సభ్యులతో మనసు విప్పి మాట్లాడటం ఒత్తిడిని తగ్గించడంలో తోడ్పడతాయి. సామాజిక మాధ్యమాల వినియోగానికి పరిమితులు పెట్టుకోవడం, పని--వ్యక్తిగత జీవితానికి మధ్య సమతుల్యత పాటించడం కూడా అవసరం. సమస్యలు వారాల తరబడి కొనసాగినా, రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేసినా మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించాలి. మరోవైపు, మానసిక సమస్యలతో బాధపడేవారిని ఎగతాళి చేయడం, ముద్ర వేయడం కాకుండా వారికి అండగా నిలవాలి. పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచాలి. అవసరమైన కౌన్సెలింగ్ అందుబాటులో ఉండేలా చూడాలి. ప్రభుత్వాలు కూడా మానసిక ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయాలి. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఆరోగ్యమైన మనసులే పునాది!

- డాక్టర్ వర్షి
ఎంబీబీఎస్, ఎండీ (సైకియాట్రీ)
మానసిక వైద్య నిపుణుడు



వేములవాడలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

వేములవాడ అర్బన్, అక్టోబర్ 10 (ఈవార్తలు): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా వేములవాడ పట్టణంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భీమేశ్వర సదన్‌లో నూతనంగా నిర్మించిన బతుకమ్మ తెప్ప వద్ద మహిళలు బతుకమ్మలను తీసుకువచ్చి నిమజ్జనం చేశారు. పట్టణంలోని వివిధ వీధుల్లో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. మహిళల సందడి, బతుకమ్మ పాటలతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. పట్టణ మహిళలతో మాట్లాడి బతుకమ్మ నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లు, కల్పించిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. భీమేశ్వర సదన్‌లో నూతనంగా నిర్మించిన బతుకమ్మ తెప్ప వద్ద నిమజ్జన కార్యక్రమం, ఇతర ఏర్పాట్లు బాగున్నాయని పట్టణ మహిళలు సంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.




ఘనంగా మేనేజ్ పీజీడీఎం స్నాతకోత్సవం

హైదరాబాద్, అక్టోబర్ 10 (పీఐబీ): హైదరాబాద్‌లోని జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థ (మేనేజ్)లో వ్యవసాయ వ్యాపార నిర్వహణలో స్నాతకోత్తర డిప్లొమా (పీజీడీఎం-ఏబీఎం) పదో స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖలో సంయుక్త కార్యదర్శిగా (పరిపాలన, సాధారణ సమన్వయం, విస్తరణ, పప్పుధాన్యాల మిషన్) బాధ్యతలు నిర్వహిస్తున్న సంజయ్ కుమార్ అగర్వాల్ (ఐఏఎస్), మేనేజ్ డైరెక్టర్ జనరల్ హోదాలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2024 -26 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులకు పీజీడీఎం (ఏబీఎం) డిప్లొమాలను ప్రదానం చేశారు.

న్యాయం జరిగే వరకు నేరెళ్ల బాధితులకు అండ: జింక శ్రీధర్

సిరిసిల్ల, అక్టోబర్ 10 (ఈవార్తలు): నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగే వరకు బహుజన సేన అండగా నిలుస్తుందని ఆ సంస్థ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ స్పష్టం చేశారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో గతంలో ఇసుక లారీల రాకపోకల నేపథ్యంలో చోటుచేసుకున్న ఘటనలో ఎనిమిది మంది బాధితులపై పోలీసులు చిత్రహింసలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. బాధితులకు న్యాయం చేయాలని తమ సంస్థ మొదటి నుంచీ పోరాటానికి మద్దతు ఇస్తోందన్నారు. ఈ సందర్భంగా జింక శ్రీధర్ మాట్లాడుతూ.. గ్రామంలో ఇసుక లారీల వేగవంతమైన రాకపోకలతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని, ఈ నేపథ్యంలో గ్రామస్థులు లారీలను అడ్డుకున్నారని పేర్కొన్నారు. అనంతరం ఎనిమిది మందిని అరెస్టు చేసి పోలీసులు చిత్రహింసలకు గురిచేశారని బాధితులు ఆరోపిస్తున్నట్లు తెలిపారు. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవించే పేద కుటుంబాలకు చెందినవారిపై ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమన్నారు. బాధితులు పెంట బాణయ్య, కోల హరీష్, చెప్పాల బాలరాజు, పసుల ఈశ్వర్ కుమార్, కోరికంటే గణేష్, చీకోటి శ్రీనివాస్, గంధం గోపాల్, బత్తుల మహేష్‌లకు న్యాయం చేయాలని బహుజన సేన పలు సందర్భాల్లో డిమాండ్ చేసిందని గుర్తుచేశారు. బాధితులు పెంట బాణయ్య, కోల హరీష్‌లు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నారని, వారికి తమ సంస్థ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



వేములవాడ అర్బన్, అక్టోబర్ 10 (ఈవార్తలు): బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొదురుపాక బ్రిడ్జి ఎక్కే రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగ శేఖర్ (29) అనే ఆటో డ్రైవర్ మృతి చెందాడు. ముందుగా వెళ్తున్న మరో ఆటోను వెనుక నుంచి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేములవాడకు చెందిన ఎండీ సోహెల్ వద్ద నాగ శేఖర్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం సుమారు 9 గంటలకు మరో ఆటో కొనుగోలు చేసేందుకు సోహెల్‌తో కలిసి వెంకట్రావుపల్లి గ్రామానికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో సోహెల్ ఆటో (నంబరు ఏపీ 01 డబ్ల్యూ 6586) ముందుగా, నాగ శేఖర్ నడుపుతున్న ఆటో (నంబరు ఏపీ 15 వై 6316) వెనుకగా వస్తున్నాయి. మధ్యాహ్నం సుమారు 12 గంటలకు కొదురుపాక రింగ్ రోడ్డు దాటి బ్రిడ్జి ఎక్కే మార్గంలో ముందుగా వెళ్తున్న సోహెల్ ఆటో ఎలాంటి సంకేతం ఇవ్వకుండా అకస్మాత్తుగా బ్రేకులు వేయడంతో వెనుక నుంచి వస్తున్న నాగ శేఖర్ ఆటో దాన్ని ఢీకొట్టింది. దీంతో నాగ శేఖర్ నడుపుతున్న ఆటో కుడివైపునకు పల్టీ కొట్టింది. ఆటో ముందు అద్దం పగిలి, నాగ శేఖర్ మెడ కుడివైపున తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య నాగ అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బోయినపల్లి ఎస్సై ఎన్. రమాకాంత్ వెల్లడించారు.

తాగునీటికే తొలి ప్రాధాన్యం


రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి.. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల, అక్టోబర్ 10 (ఈవార్తలు): రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశాలున్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. నీటి లభ్యత తగ్గే పరిస్థితులు ఏర్పడితే తాగునీటికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం ఎల్‌నినో పరిస్థితులు క్రమంగా బలపడే అవకాశం ఉందని, దీనివల్ల రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గవచ్చని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సాధారణం కంటే 12 శాతం తక్కువ వర్షపాతం నమోదవుతోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ లోటు మరింత పెరిగే అవకాశముందని, దీనివల్ల సాగునీటి లభ్యతపై ప్రభావం పడవచ్చని అన్నారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం కోటి 16 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నాయని మంత్రి వివరించారు. గత ఏడాదితో పోలిస్తే వరి సాగు విస్తీర్ణం కేవలం 1.20 లక్షల ఎకరాలు మాత్రమే తగ్గిందన్నారు. ప్రత్యామ్నాయ పంటలను 33 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ ఆశించిన ఫలితాలు సాధించలేకపోయామని తెలిపారు. ప్రస్తుతం 49 లక్షల ఎకరాల్లో వరి సాగు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆగస్టు 7 తర్వాత కూడా మరో 10 లక్షల ఎకరాల్లో వరి సాగు విస్తరించిందని వెల్లడించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగులో తగిన మార్పులు చేసుకోవాలని మంత్రి సూచించారు. భూములను ఖాళీగా ఉంచకుండా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలన్నారు. నీటి వినియోగాన్ని తగ్గిస్తూ వ్యవసాయం కొనసాగించేలా రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వర్షపాతం తగ్గే అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని, అందుబాటులో ఉన్న నీటికి అనుగుణంగా పంటలను ఎంచుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య, జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

త్వరలోనే వైద్య కళాశాలలో మౌలిక వసతులు

జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలో పరిష్కరించి, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. శనివారం కళాశాలను సందర్శించిన ఆయన విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో నిర్మాణ పనులు పూర్తికాకపోవడం, మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు రెండు రోజుల క్రితం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లినట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి, కళాశాలను త్వరగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని సంబంధిత మంత్రులు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. విద్యార్థులతో ఫోన్‌లో మాట్లాడిన సమయంలో స్వయంగా కళాశాలను సందర్శించి సమస్యలను తెలుసుకుంటానని చెప్పిన మేరకు శనివారం అక్కడికి చేరుకుని వారితో సమావేశమయ్యారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతోపాటు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల సమస్యలను సంబంధిత మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.



ఎకరాకు 50 వేల పరిహారం ఇవ్వాలి: సుంకె

గంగాధర, అక్టోబర్ 10 (ఈవార్తలు): విద్యుత్ కోతలతో ఎండిపోతున్న వరి పంటలను వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం అందించాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని గర్షకుర్తి, తాడిజెర్రి గ్రామాల్లో విద్యుత్ కోతల కారణంగా ఎండిపోతున్న వరి పంటలను శనివారం బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ.. విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంటలను కాపాడుకునేందుకు రోజుకు రూ.3,500 నుంచి రూ.4,000 వరకు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో ఉందని, మరో పది రోజులపాటు సక్రమంగా విద్యుత్ సరఫరా చేస్తే పంట చేతికొచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం రోజుకు కనీసం ఆరు గంటలపాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి పంటలను కాపాడాలని, ఇప్పటికే నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు

12 మందికి ఆపరేషన్లు.. ఉచితంగా కళ్లద్దాలు, మందుల పంపిణీ

జగిత్యాల, అక్టోబర్ 10 (ఈవార్తలు): జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు చెందిన పావని కంటి ఆసుపత్రిలో రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో శనివారం 12 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి ఉచితంగా కళ్లద్దాలు, మందులు పంపిణీ చేశారు. నిరుపేదలకు కంటి వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఆదివారం
SUNDAY
11-10-2026

సంపుటి (Volume):2 ‖ సంచిక: (Issue): 103

జగిత్యాల
JAGITIAL

పేజీలు: (PAGES):12
వెల (PRICE): 2.00

Circulated to Telangana
Published from Jagitial

PRGI REGD NO: TGTEL/25/A1385

www.evarthalu.com

నేటి ఈవార్తలు

EVARTHALU

దినపత్రిక

అటుకుల బతుకమ్మ శుభాకాంక్షలు

అరచేతిలో ఈవార్తలు దినపత్రిక
స్కాన్ చేయండి..
ఆండ్రాయిడ్ యాప్
డౌన్‌లోడ్ చేసుకోండి..
GET IT ON Google Play





బాధ్రింకలు బంధీ!

ఎక్కడికక్కడ అరెస్టులు, నేతల నిర్బంధం



జంతర్ మంతర్ వైపు అడుగడుగునా అడ్డంకులు

45 మెట్రో స్టేషన్లలో ఆంక్షలు.. వేలమంది అదుపులోకి

నేడూ నిరసనలు కొనసాగుతాయి: సీజేపీ

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఇచ్చిన పిలుపు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. శనివారం జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన 'జంతర్ మంతర్ 2.0' నిరసనకు ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించడంతో నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. నిరసనలో పాల్గొనేందుకు వచ్చిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను విమానాశ్రయంలోనే అదుపులోకి తీసుకున్నారు. యూట్యూబర్ ధ్రువ్ రాలీతో పాటు పలువురు రాజకీయ నాయకులు, కార్యకర్తలు, న్యాయవాదులను కూడా పోలీసులు నిర్బంధించారు. మరోవైపు, జంతర్ మంతర్ పరిసరాల్లో రాకపోకలపై ఆంక్షలు, 45 మెట్రో స్టేషన్లలో ప్రవేశ, నిష్క్రమణ నియంత్రణలతో రాజధానిలో జనజీవనం ప్రభావితమైంది. నిరసనను అడ్డుకోవడం ద్వారా ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శించగా, శాంతిభద్రతలు, ప్రజా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ కోసమే చర్యలు తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



న్యూఢిల్లీ, అక్టోబర్ 10 (ఈవార్తలు): సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, పార్టీ ప్రతినిధి సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా శనివారం ఉదయం ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకోగానే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. విమానం దిగకముందే పోలీసులు లోపలికి వెళ్లి వారిని నిర్బంధించినట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. ఈ పరిణామం విమానాశ్రయంలో ఉద్రిక్తతకు దారితీసింది. తనను అరెస్టు చేసినా ఉద్యమం ఆగదని దీప్కే స్పష్టం చేసినట్లు సమాచారం. జంతర్ తరువాయి 4 వ పేజీలో...



ఈసీకి 124 మంది మాజీ సివిల్ సర్వెంట్ల మద్దతు

న్యూఢిల్లీ: భారత ఎన్నికల సంఘం పనితీరుపై వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ 124 మంది మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు సంయుక్తంగా దేశ ప్రజలకు ఒక బహిరంగ లేఖ రాశారు. "కేవలం అనుమానం అనేది ఎప్పటికీ రుజువు కాదు" అని స్పష్టం చేస్తూ, ఆధారాలు లేకుండా చేసే ఆరోపణలు ప్రజాస్వామ్యంపై ప్రజలకున్న నమ్మకాన్ని బలహీనం చేస్తాయని వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఉద్యోగ జీవితమంతా ఎన్నికల ప్రక్రియను దగ్గరుండి నడిపించిన అనుభవం తమకు ఉందని మాజీ అధికారులు లేఖలో గుర్తుచేశారు. "మేము ఏ రాజకీయ పార్టీకి చెందినవారం కాదు. కానీ ఎలాంటి ఆధారాలు లేకుండా మన దేశ ఎన్నికలపై 'రిగ్గింగ్' అనే నింద వేస్తుండటం వల్లే మేం స్పందిస్తున్నాం. నిజమైన రిగ్గింగ్ ఎలా ఉంటుందో మా సర్వీసు కాలంలో చూశాం. బూత్ వద్ద తుపాకులు పట్టుకోవడం, బ్యాలెట్ బాక్సులను దొంగిలించడం, ఓటర్లను తరిమికొట్టడం వంటివి అప్పట్లో సర్వసాధారణంగా జరిగేవి. దాన్ని అరికట్టేందుకే పార్లమెంట్ 1989లో బూత్ క్యాప్చరింగ్‌ను నేరంగా ప్రకటించింది" అని వారు వివరించారు. ఎన్నికల నిర్వహణలో వచ్చిన పారదర్శకతకు నిదర్శనంగా బిహార్‌ను లేఖలో ప్రస్తావించారు. ఒకప్పుడు హింస, బూత్ క్యాప్చరింగ్‌కు కేంద్రంగా ఉన్న బిహార్‌లో, చరిత్రలోనే తొలిసారిగా 2025 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక్క బూత్‌లో కూడా రీపోలింగ్ లేకుండా సజావుగా ఎన్నికలు జరిగాయని గుర్తుచేశారు. 1951 తర్వాత అత్యధిక ఓటింగ్ నమోదు కావడమే కాకుండా, మహిళలు భారీ సంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకున్నారని వారు పేర్కొన్నారు. అధికారులు సాధువులుగా మారడం వల్ల ఇది జరగలేదని, ఎన్నికల సంఘం పటిష్టంగా రూపొందించిన పారదర్శక వ్యవస్థ వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు.

బంగారం-వెండి ధరలు

బంగారం-వెండి ధరలు (హైదరాబాద్‌లో)

గ్రాము-24 క్యారెట్స్):	రూ.15,142
వెండి (కిలో):	రూ.2,45,000
ప్లాటినం (గ్రాము):	రూ.5,196

విశ్వవాణి

మధుమేహం వల్ల నరాలు దెబ్బతినడమే కాకుండా, ఎముకల ఆరోగ్యంపైనా ప్రభావం పడవచ్చని జాన్స్ హాప్కిన్స్ విశ్వవిద్యాలయ పరిశోధకుల అధ్యయనం సూచిస్తోంది. అధిక కొవ్వు ఆహారం కారణంగా రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి, ఇన్సులిన్ నిరోధకత, నరాల నష్టం ఏర్పడిన యువ మగ ఎలుకలను పరిశోధకులు అధ్యయనం చేశారు. వాటి పొడవైన ఎముకల చుట్టూ ఉండే నర తంతువులు గణనీయంగా తగ్గాయి. ఎముకను కప్పి ఉండే పలుచని పొరలో ఈ తగ్గుదల 76 శాతం వరకు నమోదైంది. ఎముకల పరిమాణం తగ్గడంతోపాటు, వాటి లోపలి, బయటి నిర్మాణాలు కూడా పలుచబడ్డాయి.

ప్రపంచానికి మన బియ్యం

సన్న బియ్యం ఎగుమతికి ప్రణాళికలు.. మనీలా సదస్సులో టీజీ ప్రభుత్వ ఆహ్వానం



రాష్ట్రంలో పండుతున్న మేలురకం సన్న బియ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఆసియా, ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల్లోని కొనుగోలుదారులతో దీర్ఘకాలిక సరఫరా ఒప్పందాలు కుదుర్చుకోవడంపై దృష్టి సారించింది. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరిగిన 'అంతర్జాతీయ ప్రపంచ వరి సదస్సు (ఐడబ్ల్యుఆర్‌సీ) 2026'లో ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తన లక్ష్యాలను స్పష్టం చేసింది. ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, తెలంగాణ బియ్యాన్ని నేరుగా కొనుగోలు చేసేందుకు ముందుకు రావాలని అంతర్జాతీయ రిటైలర్లు, ఫుడ్ కంపెనీలు, ఎగుమతిదారులను ఆహ్వానించారు.

మనీలా: దేశీయంగా మిగులు నిల్వలను నిర్వహించడమే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్లలో అధిక విలువను సృష్టించడంపై దృష్టి సారించామని ఆయన వివరించారు. దేశీయ ఆహార భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు. గత సీజన్‌లో తెలంగాణలో 18.5 మిలియన్ టన్నుల వరి ఉత్పత్తి జరిగిందని, ఇది దేశ మొత్తం ఉత్పత్తిలో దాదాపు 12 శాతమని స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. విదేశీ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అధిక నాణ్యత కలిగిన సన్న, మేలురకం బియ్యాన్ని బ్రాండెడ్, ట్రేసబుల్ (ఎక్కడ పండిందో గుర్తించే వీలున్న) పద్ధతిలో సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. గత తరువాయి 4 వ పేజీలో...



ఢిల్లీ ఆంక్షలపై నేడు సుప్రీం విచారణ

ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దుపై సుప్రీంకోర్టు కీలకంగా స్పందించింది. ఈ నెల 9న ఇచ్చిన ఆదేశాలను అధికారులు ఉల్లంఘించారంటూ దాఖలైన పిటిషన్‌పై ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టనుంది. నిరసనల సమయంలో ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయకూడదని కోర్టు స్పష్టం చేసినప్పటికీ.. ఆంక్షలు కొనసాగించారన్నది పిటిషనర్ ఆరోపణ.


న్యూఢిల్లీ: జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనతో కూడిన ప్రత్యేక ధర్మాసనం ఈ కేసును విచారించనుంది. న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌తో పాటు, నిరసనల సమయంలో పలువురిని నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌నూ ధర్మాసనం పరిశీలించనుంది. ఢిల్లీలో శనివారం జరిగిన నిరసనల సందర్భంగా ప్రతిపక్ష నేతలను ముందస్తుగా నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి హెబియస్ కార్పస్ పిటిషన్ తరువాయి 4 వ పేజీలో...

రేడియల్ రోడ్డు-2 టెండర్లు రద్దు చేయండి

సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ.. ప్రభుత్వానికి 600 కోట్ల నష్టమని వెల్లడి



హైదరాబాద్, అక్టోబర్ 10 (ఈవార్తలు): రాష్ట్రంలో చేపట్టిన రేడియల్ రోడ్డు-2 ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని, వాటిని తక్షణమే రద్దు చేసి సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. రూ.3,296 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టులో కావాల్సిన కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డులోని బుద్వేల్ నుంచి కొడంగల్ సమీపంలోని ఎన్‌హెచ్-167ఎన్ వరకు నిర్మించ తలపెట్టిన 81.15 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే పనులను ప్యాకేజీలుగా విభజించి, తమకు అనుకూలమైన సంస్థలకు కట్టబెట్టారని కేటీఆర్ తన లేఖలో ఆరోపించారు. తక్కువ ధరకు బిడ్లు దాఖలు చేసిన వారిని అనర్హులుగా ప్రకటించి, అంచనా వ్యయం కంటే ఎక్కువ ధరకు పనులు కేటాయించడం తరువాయి 4 వ పేజీలో...



ఏపీ 'స్థానిక' రిజర్వేషన్లు ఖరారు

ఆర్ఆర్ మిశ్రా కమిషన్ సిఫార్సులకు ఆమోదం

అమరావతి, అక్టోబర్ 10 (ఈవార్తలు): ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్లపై చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చంద్రబాబు అధ్యక్షతన శనివారం జరిగిన కేబినెట్ సమావేశంలో... రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ చేసిన సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ ఆమోదించిన వివరాల ప్రకారం... స్థానిక సంస్థల్లో వివిధ పదవులకు కొత్త బీసీ రిజర్వేషన్ల శాతాలను ఖరారు చేశారు. ఇందులో మేయర్లకు 35.29 శాతం, మున్సిపల్ ఛైర్‌పర్సన్లకు 33.02 శాతం, పట్టణ వార్డు సభ్యులకు 32.78 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. అలాగే, సర్పంచ్‌లకు తరువాయి 4 వ పేజీలో...

బొద్దింకలు బందీ!

మొదటి పేజీ తరువాయి

మంతర్ వద్ద నిరసనకు అనుమతి లేకపోవడంతో ముందుగానే పోలీసులు అప్రమత్తమయ్యారు. నిరసనకు తరలివచ్చే వారిని మార్గమధ్యంలోనే అడ్డుకునేందుకు పలు ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. పార్టీ నాయకత్వం నిర్బంధంలో ఉన్నప్పటికీ ఆందోళనను కొనసాగించాలని సీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చింది.

ధ్రువ్ రాలీ సహా పలువురి నిర్బంధం

నిరసనకు మద్దతుగా పాల్గొనాలని నిర్ణయించుకున్న ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీని గురుగ్రామ్‌లోని ఆయన నివాసం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వెలువడ్డాయి. సీజేపీ న్యాయ విభాగానికి చెందిన రత్నా సింగ్‌తో పాటు పలువురు న్యాయవాదులు, కార్యకర్తలను కూడా నిర్బంధించారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సహా పలువురు ప్రతిపక్ష నాయకులు నిరసనకు మద్దతుగా ముందుకు వచ్చినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. వారిలో కొందరిని వివిధ ప్రాంతాల్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యోగేంద్ర యాదవ్, ప్రశాంత్ భూషణ్ తదితరులు కూడా నిరసనకు సంబంధించిన పరిణామాల్లో పోలీసుల చర్యలను ఎదుర్కొన్నారు. ఢిల్లీలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోనూ నిరసనకు మద్దతుగా కార్యక్రమాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకున్నట్లు సమాచారం. అయితే, నిర్బంధానికి గురైన మొత్తం వ్యక్తుల సంఖ్యపై వివిధ వార్తా సంస్థలు వేర్వేరు అంచనాలను వెల్లడించాయి.

45 మెట్రో స్టేషన్లలో ఆంక్షలు

నిరసన నేపథ్యంలో ఢిల్లీ మెట్రో రైలు సంస్థ 45 స్టేషన్లలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను తాత్కాలికంగా మూసివేసింది. రాజీవ్ చౌక్, న్యూఢిల్లీ, సెంట్రల్ సెక్రటేరియట్, పటేల్ చౌక్ సహా పలు కీలక స్టేషన్లలో ఈ ఆంక్షలు అమలయ్యాయి. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాల్సి వచ్చింది. జంతర్ మంతర్‌కు దారితీసే ప్రధాన రహదారులపై బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్‌ను మళ్లించారు. కేంద్ర ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రైల్వే సేవలపైనా ఆంక్షలు, రద్దుల ప్రభావం పడినట్లు వార్తా కథనాలు తెలిపాయి. కొన్ని ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేసినట్లు సమాచారం. రాజధానిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పెద్ద సంఖ్యలో పోలీసు, భద్రతా బలగాలను మోహరించారు. నిరసనకారులు జంతర్ మంతర్‌కు చేరకుండా పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ చర్యలతో సాధారణ ప్రయాణికులు, కార్యాలయాలకు వెళ్లేవారు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

వెనక్కి తగ్గేది లేదు: సీజేపీ

తమ నాయకులను నిర్బంధించినా ఉద్యమాన్ని విరమించబోమని సీజేపీ నాయకత్వం ప్రకటించింది. నిరసనకు నాయకత్వం వహిస్తున్న అభిజీత్ దీప్కే ముందుగానే విడుదల చేసిన వీడియో సందేశంలో, తాను నిర్బంధంలో ఉన్నా కార్యకర్తలు శాంతియుతంగా ఆందోళన కొనసాగించాలని పిలుపునిచ్చినట్లు సమాచారం. అనంతరం అజింక్యా షిండే ఉద్యమ బాధ్యతలను చేపట్టి కార్యకర్తలను సమీకరించినట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. పోలీసులు ఎక్కడ అడ్డుకున్నా అక్కడే నిరసన కొనసాగించాలని సీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చినట్లు సమాచారం. నాయకులను నిర్బంధించడం ద్వారా ఉద్యమాన్ని ఆపలేరని పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి. ఆదివారం కూడా నిరసనలు కొనసాగుతాయని తేల్చి చెప్పాయి.



ప్రతిపక్షాల ఆగ్రహం

నిరసనకారుల నిర్బంధం, రవాణా ఆంక్షలపై ప్రతిపక్ష నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నట్లు వార్తా కథనాలు తెలిపాయి. యువత, ప్రతిపక్ష నాయకులు అరెస్టులకు భయపడకుండా ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం నిలబడతారని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం. నిర్బంధ చర్యలను కొందరు నాయకులు అత్యవసర పరిస్థితుల కాలంతో పోల్చగా, ప్రభుత్వం, పోలీసుల చర్యలను సమర్థించే వర్గాలు ప్రజా భద్రత, శాంతిభద్రతల నిర్వహణను ప్రాధాన్యంగా చూపుతున్నాయి. ఈ రెండు వాదనల మధ్య నిరసన హక్కు, ప్రజా రవాణా స్వేచ్ఛ, భద్రతా చర్యల పరిధిపై చర్చ మొదలైంది.

దీక్షకు సోనమ్ వాంగ్‌చుక్ హెచ్చరిక

ఢిల్లీలో చోటుచేసుకున్న పరిణామాలపై పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆందోళన వ్యక్తం చేసినట్లు వార్తా కథనాలు తెలిపాయి. నిర్బంధంలో ఉన్న నాయకులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసినట్లు సమాచారం. వారిని విడుదల చేయకపోతే నిరాహార దీక్ష లేదా పాదయాత్ర చేపట్టే అంశాన్ని పరిశీలిస్తానని హెచ్చరించినట్లు కథనాలు పేర్కొన్నాయి.

రిజిస్ట్రేషన్లు పెరిగాయ్

21 శాతానికి పైగా పెరిగిన ఆదాయం: పొంగులేటి



హైదరాబాద్, అక్టోబర్ 10 (ఈవార్తలు): తెలంగాణలో భూముల విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థ పాలనపై విశ్వాసం ఉంచారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్లు గణనీయంగా పెరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఆదాయం భారీగా పెరిగిందని వివరించారు. గత ఏడాదితో పోలిస్తే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం 21.86 శాతం వృద్ధి చెందిందని తెలిపారు. ఈ గణాంకాలే ప్రభుత్వ పనితీరుకు, సీఎం రేవంత్ రెడ్డి పాలనా సామర్థ్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం భూములపై బీఆర్ఎస్ చేసిన అసత్య ప్రచారాలను, ఆరోపణలను ప్రజలు నమ్మలేదని పొంగులేటి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన భూ అక్రమాలను తమ ప్రభుత్వం వెలికితీస్తోందని తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతూ, ప్రజలకు వివాదరహిత భూములను అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు.

కాంగ్రెస్ 'ఓటు చోరీ' ఆరోపణలను తిప్పికొట్టండి

బీజేపీ శ్రేణులకు రాంచందర్ రావు పిలుపు

హైదరాబాద్, అక్టోబర్ 10 (ఈవార్తలు): ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలను క్షేత్రస్థాయిలో బలంగా తిప్పికొట్టాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగానే ఎన్నికల కమిషన్ (ఈసీ) పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసిందని ఆయన స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, మీడియా ప్యానలిస్టులతో జరిగిన సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. దొంగ ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండించారు. వరుస ఎన్నికల్లో ఓటమి పాలవుతున్న కాంగ్రెస్ పార్టీ, రాజ్యాంగబద్ధ సంస్థలపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ చేపట్టిన 'ఓటు చోరీ' ప్రచారాన్ని ప్రజల్లో ఎండగట్టాలని, ప్రజాస్వామ్యంలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఓటర్ల జాబితా నుంచి తమ మద్దతుదారుల పేర్లను అక్రమంగా తొలగిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో రాంచందర్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, జాతీయ స్థాయిలో రాష్ట్రపతిని కూడా కలిసి తమ వాదనలు వినిపించారు.

గెస్ట్‌హౌస్‌పై కర్ణాటకకు టీటీడీ వార్నింగ్

పవిత్ర స్థలాన్ని వ్యాపార కేంద్రంగా మార్చాలని చూస్తున్నారని ఆరోపణ

తిరుమల, అక్టోబర్ 10 (ఈవార్తలు): తిరుమలలోని కర్ణాటక ప్రభుత్వ గెస్ట్‌హౌస్ వ్యవహారంపై టీటీడీ తీవ్రంగా స్పందించింది. వివాదాస్పద నిర్ణయాన్ని కర్ణాటక సర్కార్ వెనక్కి తీసుకోకపోతే, ఆ గెస్ట్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుంటామని టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. పవిత్ర పుణ్యక్షేత్రాన్ని వ్యాపార కేంద్రంగా మార్చేందుకు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తిరుమల కొండ, సప్తగిరులు మొత్తం శ్రీ వేంకటేశ్వర స్వామికే సొంతమని, ఇతరులకు కేటాయించే హక్కు ఏ ప్రభుత్వానికీ లేదని స్పష్టం చేశారు. గతంలో మైసూరు మహారాజుకు టీటీడీ 7.5 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, దానిపై కర్ణాటక ప్రభుత్వం గెస్ట్‌హౌస్ నిర్మించుకుందని గుర్తుచేశారు. ఇటీవల కర్ణాటక కేబినెట్ ఈ గెస్ట్‌హౌస్‌ను తమ రాష్ట్ర పర్యాటక శాఖకు అప్పగించాలని నిర్ణయించిందని, ఈ నిర్ణయం వెనుక ఓ కాంగ్రెస్ మాజీ కేంద్ర మంత్రి హస్తం ఉందని భానుప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. కర్ణాటక ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలోనే వారికి నోటీసులు పంపుతామని, స్పందించకపోతే గెస్ట్‌హౌస్‌ను టీటీడీ ఆధీనంలోకి తీసుకుంటుందని తేల్చిచెప్పారు.

బీసీ రిజర్వేషన్లపై చంద్రబాబు మోసం: వైఎస్ జగన్



తాడేపల్లి, అక్టోబర్ 10 (ఈవార్తలు): స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దారుణంగా మోసం చేశారని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుతో చంద్రబాబు వైఖరి బహిర్గతమైందని విమర్శించారు. చంద్రబాబును 'మిస్టర్ 420'గా అభివర్ణించిన జగన్, ప్రతి వర్గాన్ని అబద్ధపు హామీలతో మభ్యపెట్టడం ఆయనకు అలవాటేనని 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి బీసీలను ఆకట్టుకుని, ఇప్పుడు వారిని వంచించారని జగన్ ఆరోపించారు. ఈ మోసానికి గాను చంద్రబాబు వెంటనే బీసీలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీల అమలులో వైఫల్యం, గత ప్రభుత్వ సంక్షేమ పథకాల రద్దు, విద్యా దీవెన, వసతి దీవెన పథకాలకు సంబంధించి దాదాపు రూ. 9 వేల కోట్ల బకాయిలను నిలిపివేయడం వంటి అంశాలను జగన్ ప్రస్తావించారు. 143 హామీలతో కూడిన కూటమి మేనిఫెస్టో రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద మోసమని ఆయన దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన రెండు జీవోలను అక్టోబర్ 1న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న నిబంధనను ఇది ఉల్లంఘిస్తోందని హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు పెంచుతున్నట్లు గత ఆగస్టు 18న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి.

రియాద్ ఎయిర్‌పోర్ట్ మూసివేత

రియాద్: సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై మరోసారి దాడి జరిగింది. శనివారం జరిగిన ఈ దాడితో అధికారులు ఎయిర్‌పోర్ట్‌ను ఖాళీ చేయించి, విమాన రాకపోకలను నిలిపివేశారు. రెండు రోజుల క్రితం జరిగిన దాడిలో పైలట్‌తో సహా ముగ్గురు సౌదీ పౌరులు మరణించిన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. విమానాశ్రయానికి విమానాల రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయని ఇద్దరు ప్రాంతీయ అధికారులు మీడియాకు తెలిపారు. రాజధానిలో కనీసం రెండు భారీ పేలుళ్లు వినిపించాయని రియాద్ నివాసి అహ్మద్ సయ్యద్ ఏపీ వార్తా సంస్థకు చెప్పారు. ప్రయాణికులు తమ విమాన సర్వీసుల సమాచారం కోసం ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించాలని విమానాశ్రయ అధికారులు సూచించారు.

ప్రపంచానికి మన బియ్యం


మొదటి పేజీ తరువాయి

ఏడాది ఫిలిప్పీన్స్‌కు 30,000 టన్నుల బియ్యాన్ని విజయవంతంగా ఎగుమతి చేసిన అనుభవంతో ఈ కొత్త ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు. ఒకవైపు ప్రభుత్వం ఎగుమతులపై దృష్టి సారిస్తుండగా, మరోవైపు రాష్ట్రంలో సన్న బియ్యం ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. 'సన్న బియ్యం' పీడీఎస్ పథకం కింద ప్రభుత్వం పెద్ద ఎత్తున ధాన్యం సేకరించడం, కొన్ని జిల్లాల్లో వరి సాగు తగ్గడం, ఎల్ నినో ప్రభావంపై ఆందోళనల కారణంగా బహిరంగ మార్కెట్‌లో బియ్యం లభ్యత తగ్గింది. దీంతో కొద్ది వారాల క్రితం కిలో రూ.70 ఉన్న సన్న బియ్యం ధర ఇప్పుడు రూ.80-82కి చేరింది. 25 కిలోల బస్తా ధర రూ.2,150 సమీపంలో పలుకుతోంది. ఇదే సమయంలో, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే సేకరణ వ్యయం అధికంగా ఉండటంతో ఎగుమతుల్లో పోటీని తట్టుకోలేకపోతున్నామని కొందరు మిల్లర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. థాయ్‌లాండ్, వియత్నాం నుంచి తక్కువ ధరకే బియ్యం అందుబాటులో ఉండటం మధ్యప్రాచ్యం, పశ్చిమాఫ్రికా మార్కెట్లలో భారత బియ్యంపై ప్రభావం చూపుతోందని వారు పేర్కొంటున్నారు. అయితే, దేశీయ అవసరాలు, రైతుల నుంచి ధాన్యం సేకరణకు తొలి ప్రాధాన్యం ఇస్తూనే ఎగుమతి అవకాశాలను అన్వేషిస్తామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

రేడియల్ రోడ్డు-2 టెండర్లు రద్దు చేయండి

మొదటి పేజీ తరువాయి

వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.600 కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 30న బిడ్ల దాఖలుకు గడువు ముగియగా, కేవలం ఐదు పని దినాల్లోనే అంటే అక్టోబర్ 8 నాటికి టెక్నికల్ ఎవాల్యుయేషన్, అర్హతల పరిశీలన, ఫైనాన్షియల్ బిడ్ల ప్రారంభం, పనుల కేటాయింపు పూర్తి చేయడంపై కేటీఆర్ సందేహాలు వ్యక్తం చేశారు. ఇంత భారీ ప్రాజెక్టుకు సంబంధించిన 13 బిడ్లను ఇంత తక్కువ సమయంలో ఎలా ప్రాసెస్ చేశారని ప్రశ్నించారు. ప్యాకేజీ-× పనులను ఎన్‌సీసీ లిమిటెడ్‌కు అంచనా వ్యయం కంటే 3.95 శాతం అధికంగా రూ.1,286.03 కోట్లకు కేటాయించారని, ప్యాకేజీ-×× బీవీఎస్ఆర్‌కు, ప్యాకేజీ-××× జీకేసీకి అప్పగించారని తన లేఖలో పేర్కొన్నారు. అంచనా వ్యయాలు, కోట్ చేసిన ధరలు, బిడ్దర్ల అనర్హతకు గల నిర్దిష్ట కారణాలు, తుది కాంట్రాక్ట్ విలువలు, టెక్నికల్ ఎవాల్యుయేషన్ నివేదికలతో సహా అన్ని రికార్డులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. గత మూడేళ్లలో హెచ్‌ఎండీఏ, హెచ్‌జీఎంఎల్ కేటాయించిన రూ.100 కోట్లకు పైబడిన కాంట్రాక్టులపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)తో ప్రత్యేక ఆడిట్ జరిపించాలని, టెండర్ల ప్రక్రియపై శ్వేతపత్రం విడుదల చేయాలని కూడా కేటీఆర్ కోరారు. కేటీఆర్ రాసిన ఈ లేఖతో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కాంట్రాక్టులలో పారదర్శకతపై రాజకీయ చర్చ మరింత తీవ్రమైంది.



ఈసీ రాజకీయ కుట్రతో ఆరోపణలు: ఏసీఎస్ రాజు

జగిత్యాల, అక్టోబర్ 10 (ఈవార్తలు): ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేస్తూ దేశంలో అలజడి సృష్టించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆరోపించారు. జగిత్యాల విద్యానగర్‌లోని సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయనతోపాటు ఉమ్మడి జిల్లా కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, చిట్ల గంగాధర్ మాట్లాడారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా కోరడం సరికాదన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుండటాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని విమర్శించారు. దేశ భద్రతకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఉత్తరాఖండ్‌లో వరుస భూకంపాలు

ఒకే రోజు రెండుసార్లు ప్రకంపనలు

ఉత్తరకాశీలో 4.2 తీవ్రతతో ప్రకంపనలు

ఉత్తరకాశీ: ఉత్తరాఖండ్‌లో భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. శనివారం ఒక్కరోజే రాష్ట్రంలో రెండుసార్లు భూమి కంపించింది. సాయంత్రం ఉత్తరకాశీ జిల్లాలో భూకంపం సంభవించగా, అంతకు కొన్ని గంటల ముందు బాగేశ్వర్ జిల్లాలో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వరుస ఘటనలతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్‌సీఎస్) వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈరోజు రాత్రి 8:07 గంటల సమయంలో ఉత్తరకాశీ జిల్లాలో భూమి కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.2గా నమోదైంది. భూమికి 11 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతకుముందు మధ్యాహ్నం 3:40 గంటలకు బాగేశ్వర్ జిల్లాలో కూడా స్వల్ప ప్రకంపనలు వచ్చాయి. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.8గా నమోదైంది. ఈ భూకంప కేంద్రం 5 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు ఎన్‌సీఎస్ తెలిపింది. ఈ రెండు భూకంపాల వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరిగినట్లు ఇంతవరకు సమాచారం అందలేదు. ఇటీవలి కాలంలో ఉత్తరాఖండ్‌లో భూకంపాలు తరచూ సంభవిస్తున్నాయి. అక్టోబర్ 6వ తేదీన చమోలీ జిల్లాలో 4.9 తీవ్రతతో భూకంపం రాగా, దాని ప్రభావం దేశ రాజధాని ఢిల్లీ, పరిసర ప్రాంతాలపై కూడా పడింది. తాజా ప్రకంపనలతో దేవభూమిలో మరోసారి భూకంపాల భయం నెలకొంది.

ఏపీ 'స్థానిక' రిజర్వేషన్లు ఖరారు

మొదటి పేజీ తరువాయి

27.95 శాతం, ఎంపీటీసీలకు 25.55 శాతం, ఎంపీపీలు, జెడ్పీటీసీలకు 24.60 శాతం చొప్పున కోటా కేటాయించారు. జెడ్పీ ఛైర్‌పర్సన్లకు మాత్రం 23.08 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను సుప్రీంకోర్టు తిరస్కరించిన నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. కోర్టు తీర్పును గౌరవిస్తూ, నిబంధనలకు అనుగుణంగా బీసీలకు లబ్ధి చేకూర్చేలా ఈ రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు మంత్రులు తెలిపారు. గత ప్రభుత్వం అమలు చేసిన రిజర్వేషన్ల కన్నా ఇవి మెరుగ్గా ఉన్నాయని వారు పేర్కొన్నారు. చట్టపరంగా రిజర్వేషన్లు అందిస్తూనే, కూటమి పక్షాల మధ్య సీట్ల పంపకాల ద్వారా మొత్తం మీద 34 శాతం ప్రయోజనం బీసీలకు దక్కేలా చూస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఢిల్లీ ఆంక్షలపై నేడు సుప్రీం విచారణ

మొదటి పేజీ తరువాయి

దాఖలు చేశారు. నలుగురు మాజీ ముఖ్యమంత్రులు సహా ప్రతిపక్ష నేతలను నిర్బంధించడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును అణచివేయడానికి ముందస్తు నిర్బంధాన్ని ఉపయోగించకూడదని ఆమె వాదించారు. నిరసనకారులను రోడ్లపై నుంచి, ప్రతిపక్ష నేతలను వారి ఇళ్ల నుంచి పోలీసులు తీసుకెళ్లడంపైనా ప్రశ్నించారు.







కోల్‌కతా సైన్స్ సిటీలో అబ్బురపరిచే అనుభూతులు

పుస్తకాల ప్రపంచం దాటి.. విజ్ఞాన లోకంలోకి!

విద్యార్థులకు విజ్ఞాన గని 3డీ థియేటర్‌లో సరికొత్త అనుభవం

ప్రయోగాలతో నేర్చుకునే అవకాశం.. ప్రకృతి నుంచి అంతరిక్షం వరకు ..ఎన్నో విశేషాలు

పుస్తకాల్లో చదివిన విజ్ఞానాన్ని కళ్లముందు చూస్తే ఎలా ఉంటుంది? తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన శాస్త్రీయ సూత్రాలు మన కళ్లముందే పనిచేస్తుంటే ఎలా అనిపిస్తుంది? అంతరిక్షం, భూమి, జీవ పరిణామం, సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలను ఒకేచోట అనుభవపూర్వకంగా తెలుసుకునే అవకాశం లభిస్తే విద్యార్థుల్లో ఎలాంటి ఆసక్తి కలుగుతుంది? ఈ ప్రశ్నలకు సమాధానం వెతకాలంటే పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని సైన్స్ సిటీని సందర్శించాల్సిందే.
(ఈవార్తలు - ఎడిటర్స్ నోట్)


సైన్స్ సిటీలో అడుగుపెట్టగానే మరో ప్రపంచంలోకి ప్రవేశించిన భావన కలుగుతుంది. మన చుట్టూ కనిపించే ప్రతి అంశం ఏదో ఒక విషయాన్ని నేర్పుతున్నట్లు అనిపిస్తుంది. విజ్ఞానం అంటే కేవలం పాఠ్యపుస్తకాల్లోని నిర్వచనాలు, సూత్రాలు, ప్రశ్నలు, సమాధానాలు మాత్రమే కాదని.. చూడటం, పరిశీలించడం, ప్రశ్నించడం, అర్థం చేసుకోవడం ద్వారా కూడా నేర్చుకోవచ్చని ఈ ప్రదేశం గుర్తుచేస్తుంది. ముఖ్యంగా 3డీ థియేటర్‌లో కలిగిన అనుభూతి మరపురానిది. తెరపై కనిపించే దృశ్యాలు మనకు దగ్గరగా ఉన్నట్లుగా, వాటిలో మనమూ భాగమైనట్లుగా అనిపించడం ఈ అనుభవంలోని ప్రత్యేకత. వినోదంతోపాటు విజ్ఞానాన్ని అందించే ఇలాంటి ఏర్పాట్లు విద్యార్థుల అభ్యసనాన్ని మరింత ఆసక్తికరంగా మార్చగలవు.

విజ్ఞానాన్ని పరిచయం చేసే విశాల ప్రపంచం

కోల్‌కతా సైన్స్ సిటీని 1997 జూలై 1న ప్రారంభించారు. భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ విజ్ఞాన సంగ్రహాలయాల మండలి ఆధ్వర్యంలో ఇది అభివృద్ధి చెందింది. విజ్ఞానశాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా పరిచయం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. ఇది కేవలం ప్రదర్శనశాల కాదు. శాస్త్రీయ అంశాలను ప్రత్యక్షంగా చూడటానికి, వాటి వెనుక ఉన్న సూత్రాలను తెలుసుకోవడానికి, కొత్త విషయాలపై ఆసక్తిని పెంచుకోవడానికి ఉపయోగపడే విజ్ఞాన కేంద్రం. ఇక్కడి ప్రదర్శనలు చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరినీ ఆకట్టుకునేలా రూపొందించారు. సైన్స్ సిటీ ప్రాంగణంలో అంతరిక్ష విజ్ఞానానికి సంబంధించిన ప్రదర్శనలు, భౌతికశాస్త్ర ప్రయోగాలు, జీవ పరిణామం, భూమి స్వరూపం, జీవవైవిధ్యం, సముద్ర సంబంధిత అంశాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటి విభిన్న విషయాలను పరిచయం చేసే విభాగాలు ఉన్నాయి. ప్రతి విభాగం ఒక కొత్త అంశాన్ని తెలుసుకునే అవకాశాన్ని కల్పిస్తుంది.

3డీ థియేటర్.. తెరపై కనిపించే దృశ్యాలే మన ముందుకొచ్చినట్లు

సైన్స్ సిటీలో ప్రత్యేకంగా ఆకట్టుకున్నది 3డీ థియేటర్. సాధారణంగా సినిమా చూస్తున్నప్పుడు తెరపై దృశ్యాలను మనం ప్రేక్షకులుగా చూస్తాం. కానీ త్రిమితీయ దృశ్యాలను ప్రత్యేక కళ్లద్దాల సహాయంతో వీక్షించినప్పుడు వాటికి లోతు, దూరం ఉన్నట్లుగా కనిపిస్తుంది. తెరపై జరుగుతున్న సంఘటనలు మన ముందే జరుగుతున్నాయన్న భావన కలుగుతుంది. సైన్స్ సిటీలోని 3డీ థియేటర్‌లో ప్రత్యేక దృశ్య ప్రదర్శన సాంకేతికతను ఉపయోగిస్తారు. అక్కడి ప్రదర్శనను చూస్తున్నప్పుడు విజ్ఞాన సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రత్యక్షంగా అనుభవించవచ్చు. ముఖ్యంగా విద్యార్థులకు ఇది వినోదం మాత్రమే కాదు. దృశ్యాల ద్వారా ప్రకృతి, జంతుజాలం, జీవవైవిధ్యం వంటి అంశాలపై ఆసక్తి పెంచుకునే అవకాశం కూడా. వన్యప్రాణుల జీవనాన్ని పరిచయం చేసే 'జంగిల్ సఫారీ' 3డీ ప్రదర్శన ఇందులో ఒకటి. అడవులు, జంతువుల సహజ ఆవాసాలు, వాటి ప్రవర్తన, జీవవైవిధ్యం, అటవీ సంరక్షణ వంటి అంశాలను ఆసక్తికరంగా తెలుసుకునేలా ఈ ప్రదర్శన రూపొందించారు.



అంతరిక్షం.. కాలం.. విశ్వం గురించి తెలుసుకునే అవకాశం


సైన్స్ సిటీలోని 'స్పేస్ ఒడిస్సీ' విభాగం అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తి ఉన్నవారికి ప్రత్యేక ఆకర్షణ. అంతరిక్ష ప్రదర్శనలు, గ్రహాల గురించి వివరించే దృశ్య, మల్టీమీడియా ఏర్పాట్లు, కాలం, దృశ్య భ్రమలకు సంబంధించిన ప్రదర్శనలు ఇక్కడ ఉన్నాయి. విశ్వం ఎంత విశాలమైనది? గ్రహాలు ఎలా ఏర్పడ్డాయి? మన భూమి సౌర కుటుంబంలో ఎక్కడ ఉంది? అంతరిక్షంలో జరిగే పరిణామాలను శాస్త్రవేత్తలు ఎలా అధ్యయనం చేస్తారు? వంటి ప్రశ్నలపై ఆసక్తి పెంచుకునేందుకు ఈ విభాగం తోడ్పడుతుంది. ఇక్కడి అంతరిక్ష ప్రదర్శనశాల, కాలయంత్రం, త్రిమితీయ థియేటర్ వంటి ఆకర్షణలు విజ్ఞానాన్ని దృశ్యరూపంలో పరిచయం చేస్తాయి. ముఖ్యంగా చిన్నప్పటి నుంచే అంతరిక్షం, ఖగోళశాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలనుకునే విద్యార్థులకు ఇలాంటి ప్రదేశాలు స్ఫూర్తినిస్తాయి.

డైనమోషన్ హాల్.. ప్రయోగాలే పాఠాలు

విజ్ఞానాన్ని కేవలం వినడం లేదా చదవడం కంటే, అది ఎలా పనిచేస్తుందో ప్రత్యక్షంగా చూడటం మరింత ప్రభావవంతంగా ఉంటుంది. ఈ భావనకు అనుగుణంగా సైన్స్ సిటీలోని డైనమోషన్ హాల్ సందర్శకులకు భిన్నమైన అనుభూతిని అందిస్తుంది. భౌతికశాస్త్రంలోని సూత్రాలను అర్థం చేసుకునేందుకు ఉపయోగపడే అనేక ప్రదర్శనలు ఇక్కడ ఉన్నాయి. కదలిక, శక్తి, సమతుల్యత, కాంతి, ధ్వని వంటి అంశాలను ఆసక్తికరమైన ప్రయోగాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుంది. నేలపై ఏర్పాటు చేసిన సంగీత పియానో తరహా ప్రదర్శనపై నడుస్తూ శబ్దాలను సృష్టించడం, గాలిలో తేలుతున్నట్లు కనిపించే వస్తువులను పరిశీలించడం, అంతులేని లోతు ఉన్నట్లు భ్రమ కలిగించే నిర్మాణాన్ని చూడటం వంటి ఏర్పాట్లు సందర్శకుల్లో ఆసక్తిని పెంచుతాయి. ఇలాంటి ప్రయోగాలను చూసిన విద్యార్థుల్లో సహజంగానే ప్రశ్నలు తలెత్తుతాయి. ఒక వస్తువు ఎందుకు కదులుతుంది? గాలిలో వస్తువు ఎలా తేలుతుంది? అద్దాల్లో ప్రతిబింబాలు ఎందుకు భిన్నంగా కనిపిస్తాయి? శబ్దం ఎలా ఉత్పత్తి అవుతుంది? ఇలా ప్రశ్నించడం ద్వారా శాస్త్రీయ ఆలోచనా విధానం పెంపొందుతుంది.

జీవ పరిణామం.. భూమి చరిత్ర.. మానవ ప్రస్థానం

భూమిపై జీవం ఎలా అభివృద్ధి చెందింది? జీవులు కాలక్రమంలో ఎలాంటి మార్పులకు లోనయ్యాయి? మానవ పరిణామం ఎలా సాగింది? అనే అంశాలను అర్థం చేసుకోవడానికి సైన్స్ సిటీలో ప్రత్యేక ప్రదర్శనలు ఉన్నాయి. 'సైన్స్ ఎక్స్‌ప్లోరేషన్ హాల్'లో జీవ పరిణామం, మానవ పరిణామం, భారతదేశ విజ్ఞాన-సాంకేతిక వారసత్వం, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలను పరిచయం చేస్తారు. ఈ విభాగం సుమారు 5,400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటైంది. ప్రదర్శనల ద్వారా సందర్శకులు ప్రశ్నిస్తూ, పరిశీలిస్తూ నేర్చుకునే విధానానికి ప్రాధాన్యం ఇస్తారు. జీవ పరిణామాన్ని వివరించే చీకటి ప్రయాణ ప్రదర్శనలో 56 యాంత్రిక జంతు నమూనాలను ఏడు విభాగాలుగా ఏర్పాటు చేశారు. జీవ పరిణామంలోని కీలక దశలు, ఆయా కాలాలకు సంబంధించిన జీవరూపాలను పరిచయం చేయడం దీని ప్రత్యేకత. పాఠ్యపుస్తకాల్లో చదివిన అంశాలను ఇలాంటి ప్రదర్శనలతో అనుసంధానించగలిగితే విద్యార్థులకు వాటిపై స్పష్టమైన అవగాహన ఏర్పడుతుంది. చరిత్ర, జీవశాస్త్రం, భూగోళశాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం పరస్పరం ఎలా ముడిపడి ఉన్నాయో తెలుసుకోవచ్చు.



భూమి.. ప్రకృతి.. జీవవైవిధ్యం

మనిషి జీవితం ప్రకృతితో విడదీయలేనిది. భూమి నిర్మాణం, వాతావరణ మార్పులు, జీవవైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను తెలుసుకోవడం నేటి తరానికి ఎంతో అవసరం. సైన్స్ సిటీలోని ఎర్త్ ఎక్స్‌ప్లోరేషన్ హాల్, బాహ్య విజ్ఞాన ఉద్యానవనం, ప్రకృతి బాట, సీతాకోకచిలుకల పెంపక కేంద్రం వంటి విభాగాలు ఈ అంశాలపై అవగాహన కల్పించేందుకు ఉపయోగపడతాయి. సీతాకోకచిలుకల జీవిత చక్రం, ప్రకృతిలో వాటి పాత్ర, వివిధ జీవరూపాల ప్రాధాన్యం వంటి విషయాలను తెలుసుకోవచ్చు. భూమి, పర్యావరణానికి సంబంధించిన ప్రదర్శనలు ప్రకృతిని కేవలం చూడటానికే పరిమితం కాకుండా, దాని వెనుక ఉన్న శాస్త్రీయ అంశాలను అర్థం చేసుకునేలా చేస్తాయి. పర్యావరణ సమస్యలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. ప్రకృతిని అర్థం చేసుకున్నప్పుడే దాని విలువను గుర్తించి, సంరక్షణ బాధ్యతను స్వీకరించగలుగుతారు.

(పీఐబీ కోల్‌కతా, హైదరాబాద్ సహకారంతో..)

కోల్‌కతా స్ఫూర్తితో హైదరాబాద్‌లో 'సైన్స్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్'

కోల్‌కతాలోని సైన్స్ సిటీ స్ఫూర్తితో హైదరాబాద్‌లోనూ సైన్స్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్ రూపుదిద్దుకుంటోంది. నగరంలోని తార్నాకాలో ఉన్న సీఎస్ఐఆర్--భారత రసాయన సాంకేతిక పరిశోధనా సంస్థ (ఐఐసీటీ) ప్రాంగణంలో రూ.232.7 కోట్ల అంచనా వ్యయంతో దీన్ని నిర్మిస్తున్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతోపాటు, విజ్ఞానశాస్త్రాన్ని ఆసక్తికరంగా పరిచయం చేయడం ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశం. ఈ విజ్ఞాన కేంద్రానికి 2024 మార్చి 4న కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. శాస్త్ర, సాంకేతిక పరిశోధనలకు పేరుగాంచిన సీఎస్ఐఆర్ సంస్థతోపాటు, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ విజ్ఞాన సంగ్రహాలయాల మండలి (ఎన్‌సీఎస్ఎం) ఈ ప్రాజెక్టు అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నాయి. ఆధునిక ప్రపంచంలో రోబోటిక్స్, కృత్రిమ మేధ, నూతన సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధాన్యం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సైన్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో రోబోటిక్స్, ఆవిష్కరణలకు సంబంధించిన ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ప్రణాళిక రూపొందించారు. సాంకేతిక పరిజ్ఞానం ఎలా పనిచేస్తుంది? యంత్రాలు నిర్దిష్ట పనులను ఎలా నిర్వహిస్తాయి? కొత్త ఆవిష్కరణలు సమాజానికి ఎలా ఉపయోగపడతాయి? వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి విభాగాలు దోహదపడతాయి. భవిష్యత్తులో శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులుగా ఎదగాలనుకునే యువతకు ఇవి ప్రేరణనిచ్చే అవకాశం ఉంది. ప్రతిపాదిత ఆకర్షణల్లో నడుస్తూ వీక్షించే జలచర ప్రదర్శనశాల కూడా ఉంది. నీటి అడుగున జీవించే జలచరాలను దగ్గరగా పరిశీలించే అనుభూతిని అందించేలా ఈ విభాగాన్ని రూపొందించాలని భావిస్తున్నారు. జలచరాల జీవన విధానం, వాటి ఆవాసాలు, జీవవైవిధ్యం వంటి అంశాలపై అవగాహన పెంచేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయి.


విద్యార్థులకు అత్యుత్తమ విజ్ఞాన కేంద్రం

విద్య అంటే పరీక్షల్లో మార్కులు సాధించడం మాత్రమే కాదు. ప్రశ్నించే తత్వం, పరిశీలనా శక్తి, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, కొత్త ఆలోచనలు చేయగలగడం కూడా విద్యలో భాగమే. సైన్స్ సిటీ వంటి విజ్ఞాన కేంద్రాలు ఈ లక్షణాలను పెంపొందించేందుకు ఉపయోగపడతాయి. తరగతి గదిలో ఉపాధ్యాయుడు వివరించిన అంశాన్ని ఇక్కడ ప్రత్యక్షంగా చూడవచ్చు. పుస్తకంలో చదివిన శాస్త్రీయ సూత్రాన్ని ఒక ప్రయోగం ద్వారా అర్థం చేసుకోవచ్చు. ఒక ప్రదర్శనను చూసిన తర్వాత దాని వెనుక ఉన్న కారణాన్ని తెలుసుకోవాలనే ఆసక్తి కలగవచ్చు. ఈ ప్రక్రియ విద్యార్థులను కేవలం సమాచారాన్ని గుర్తుంచుకునే స్థాయి నుంచి, దాన్ని అర్థం చేసుకుని అన్వయించే స్థాయికి తీసుకెళ్లగలదు. అందుకే పాఠశాలలు, కళాశాలలు విద్యార్థులను ఇలాంటి విజ్ఞాన కేంద్రాలకు తీసుకెళ్లేలా ప్రణాళికలు రూపొందించాలి. సందర్శనకు ముందు సంబంధిత పాఠ్యాంశాలను పరిచయం చేయడం, పర్యటన సమయంలో పరిశీలనలకు అవకాశం కల్పించడం, తిరిగి వచ్చిన తర్వాత విద్యార్థులతో చర్చలు నిర్వహించడం ద్వారా ఈ పర్యటనను మరింత ప్రయోజనకరంగా మార్చవచ్చు.





కయ్యారి చిత్రం



భయమేస్తోంది

టాలీవుడ్ టాలెంటెడ్ బ్యూటీ నివేదా థామస్ తనదైన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇండస్ట్రీకి వచ్చిన తక్కువ కాలంలోనే వరుస అవకాశాలతో దూసుకుపోయిన ఆమె, ఆ తర్వాత కొన్ని వ్యక్తిగత కారణాలు, లుక్ పరమైన మార్పులతో సినిమాలకు కొద్దిగా గ్యాప్ ఇచ్చారు. అయితే 2024లో '35 చిన్న కథ కాదు' చిత్రంతో అద్భుతమైన నటన కనబరిచి ఉత్తమ నటిగా పలు ప్రతిష్టాత్మక అవార్డులు కూడా సొంతం చేసుకున్నారు. ఈ విజయం తర్వాత కొద్దిరోజులు విరామం తీసుకున్న నివేదా, ఇప్పుడు సరికొత్త ఫ్యామిలీ డ్రామా 'శ్రీమతి'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలై సినీ ప్రియులను ఆకట్టుకోగా, త్వరలోనే షూటింగ్ కూడా ప్రారంభం కాబోతోంది.తాజాగా, షూటింగ్ ప్రారంభంపై నివేదా సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. "అంతా సిద్ధం! ఒక కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నాను. అది సుపరిచితమైనదే అయినా, నిస్సందేహంగా అవసరమైనది, దానికదే ఒక ప్రత్యేకమైన శైలిని కలిగి ఉంది. కొత్త సెట్‌లో మొదటి రోజు సమీపిస్తుండటంతో నాలో ఒకరకమైన ఆందోళన కలుగుతోంది. ఆత్రుత కాదు, మొదలుపెట్టాలనే ఉత్సాహం. ఒక అమ్మాయి సినిమా చిత్రీకరణకు బయలుదేరింది" అంటూ ఆమె రాసుకొచ్చిన ట్వీట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. నివేదా కంబ్యాక్ ఇస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



నా జీవితంలో మర్చిపోలేని క్షణాలు అవి

బాలీవుడ్‌లో దూసుకుపోతున్న టాలెంటెడ్ బ్యూటీ శర్వరీ వాఘ్ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నారు. తాజాగా ఆమె తన సినీ ప్రయాణానికి సంబంధించిన మధురమైన జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పంచుకున్నారు. ప్రముఖ దర్శకులు సూరజ్ బర్జాత్యా, ఇంతియాజ్ అలీలతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ ఆమె పెట్టిన ఈ పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. "కొన్ని సంభాషణలు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేస్తాయి. చిన్నప్పుడు చేసిన అల్లరి పనుల నుంచి, రాజశ్రీ హీరోయిన్ల వారసత్వంలో భాగం కావడం వరకు అన్నీ అద్భుతంగా ఉన్నాయి.ఇక సూరజ్ సార్, ఇంతియాజ్ సార్‌లతో నాకిష్టమైన కథలను పంచుకుంటూ, నా ప్రయాణంలో నాకు దక్కిన ప్రతీదానికీ కృతజ్ఞతలు తెలుపుకునేందుకు ఇదొక అద్భుతమైన సాయంత్రం" అంటూ ఆమె తన ఆనందాన్ని పంచుకున్నారు.

'కరికాల'లో కేథరిన్ హోయలు

సందీప్ కిషన్ హీరోగా తెరకెక్కుతున్న కరికాల మూవీ టీమ్‌లోకి గ్లామరస్ బ్యూటీ కేథరిన్ థ్రెసా ఎంట్రీ ఇచ్చారు. శంబాల సినిమాతో ప్రేక్షకుల్లో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యుగంధర్ ముని ఇప్పుడు కరికాలతో మరోసారి తనదైన ముద్ర వేయడానికి సిద్ధమవుతున్నారు. నిర్మాతలు మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు కలిసి ఆ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రూపొందుతున్న ఆ సినిమాను నార్మల్ స్టోరీతో కాకుండా సోషియో ఫాంటసీ బ్యాక్ డ్రాప్ లో భారీగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు సినిమాపై హైప్ పెంచాయి. ఇప్పుడు ఆ సినిమాలో సందీప్ కిషన్ కు జోడీగా కేథరిన్ థ్రెసా నటించనున్నట్లు మూవీ టీమ్ అనౌన్స్ చేసింది. ఆమెకు వెల్కమ్ చెబుతూ స్పెషల్ పోస్టర్ ను విడుదల చేసింది. సందీప్ కిషన్, కేథరిన్ కలిసి నటించడం ఇదే మొదటిసారి. దీంతో వీరిద్దరి జోడీ స్క్రీన్ పై ఎలా ఉంటుందనే ఇంట్రెస్ట్ మొదలైంది. అయితే సినిమాలో కేథరిన్ రోల్ ఎలా ఉండబోతోంది, కథలో ఆమెకు ఎంత ఇంపార్టెన్స్ ఉంటుందనేది ఇంకా తెలియదు.

నా కుటుంబ బలహీనతను వాడుకున్నాడు

త్రివిక్రమ్‌పై పూనమ్ ఫైర్

నటి పూనమ్ కౌర్, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న వివాదం మరోసారి భగ్గుమంది. త్రివిక్రమ్‌పై సోషల్ మీడియా వేదికగా పూనమ్ కౌర్ తాజాగా తీవ్రమైన, సంచలన ఆరోపణలు చేశారు. తన కుటుంబ బలహీనతను ఆసరాగా చేసుకుని, వారి నుంచి బలవంతంగా కొన్ని స్టేట్‌మెంట్లు ఇప్పించుకున్నారని ఆమె ఆరోపించారు. ఈసారి నేరుగా త్రివిక్రమ్ పేరును ప్రస్తావిస్తూ పోస్టులు పెట్టడం గమనార్హం. త్రివిక్రమ్ తీరు అత్యంత దారుణమని ఆమె వ్యాఖ్యానించారు. సమస్యలు వచ్చినప్పుడు దూరంగా జరిగి, అవసరం వచ్చినప్పుడు మళ్లీ వాడుకుంటారని విమర్శించారు. ఈ విషయంలో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) మౌనంగా ఉండటాన్ని ఆమె తీవ్రంగా ప్రశ్నించారు. "'మా' ఎవరి కోసం ఎదురుచూస్తోంది? త్రివిక్రమ్‌ను ఎందుకు ప్రశ్నించడం లేదు? ఇంకా ఎంతమంది అమాయకుల జీవితాలు నాశనం కావాలి?" అని నిలదీశారు. తాను ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినా 'మా' స్పందించలేదని పూనమ్ కౌర్ ఇదివరకే ఆరోపించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఓ సినిమాకు సంబంధించిన పరిణామాల నేపథ్యంలో ఆమె చేసిన వ్యాఖ్యలు ఫిల్మ్ ఇండస్ట్రీ వర్గాల్లో, సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. అయితే, పూనమ్ తాజా ఆరోపణలకు దారితీసిన కచ్చితమైన కారణం ఏమిటనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. ఈ వివాదంపై త్రివిక్రమ్ శ్రీనివాస్ గానీ, 'మా' అసోసియేషన్ గానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.




సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ల దుస్తులు, శారీరక మార్పులపై సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేయడం, నెటిజన్లు దారుణమైన బాడీ షేమింగ్‌కు దిగడం ఈమధ్య మరీ ఎక్కువైపోయింది. తాజాగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్లు కత్రినా కైఫ్, కృతి సనన్‌లపై జరిగిన ఆన్‌లైన్ ట్రోలింగ్ పైన 'సీతారామం' బ్యూటీ మృణాల్ ఠాకూర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తోటి నటీమణులకు మద్దతుగా నిలుస్తూ ఆమె చేసిన ఘాటు వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల అంబానీ ఇంట్లో జరిగిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న కత్రినా కైఫ్, కొడుకు విహాన్‌కు జన్మనిచ్చిన తర్వాత కాస్త బరువు పెరగడంతో కొందరు దారుణంగా బాడీ షేమింగ్ చేశారు. మరోవైపు, ఒక జ్యూవెలరీ యాడ్‌లో కృతి సనన్ ధరించిన దుస్తులపై బికినీలా ఉన్నాయంటూ పెద్ద ఎత్తున వివాదం సృష్టించారు.

స్వేచ్ఛగా జీవించే హక్కు లేదా?

ఇక ఈ పరిణామాలపై మృణాల్ ఠాకూర్ తీవ్రంగా స్పందిస్తూ, ప్రతీ చిన్న విషయానికి ఇతరులను జడ్జ్ చేయడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. తన తాజా సినిమా ప్రమోషన్లలో భాగంగా మృణాల్ ట్రోలింగ్‌పై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. అది వారి జీవితం, వారి వ్యక్తిగత ఇష్టం. ఇక ప్రతి ఒక్కరికీ తమ జీవితంలో వచ్చే ప్రతి దశను ఆస్వాదించే హక్కు ఉంది. ఇండస్ట్రీకి ఎంతో సేవ చేసిన ఈ ఐకానిక్ మహిళలను విమర్శించే హక్కు మనకు ఎక్కడిది? అంతర్జాతీయ స్థాయిలో మన దేశ ప్రతిష్టను పెంచిన వారి కష్టాన్ని మర్చిపోయి కామెంట్లు చేస్తుంటే జనాలకు పిచ్చి పట్టినట్లు అనిపిస్తోంది" అని మండిపడ్డారు.

మళ్లీశ్వరిలో నటించి తప్పు చేశా




తెలుగు పాప్ సింగర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న స్మిత.. విక్టరీ వెంకటేష్ నటించిన సూపర్ హిట్ చిత్రం 'మల్లీశ్వరి'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇందులో ఆమె విలన్ పాత్రలో కనిపించింది. అయితే.. ఈ సినిమాలో నటించడం అసలు తనకు ఇష్టం లేదని, ఇతరుల ఒత్తిడితోనే ఆ పాత్ర చేయాల్సి వచ్చిందని తాజా ఇంటర్వ్యూలో వెల్లడించింది. "మల్లీశ్వరి' కథ విన్నప్పుడే ఆ పాత్ర చేయకూడదని నిర్ణయించుకున్నా. నాకు నటనపై పెద్దగా ఆసక్తి లేదు. ముఖ్యంగా ఆ నెగెటివ్ పాత్ర చేయడం ఏమాత్రం ఇష్టం లేదు. అయితే.. గతంలో ఎన్నో మంచి సినిమా అవకాశాలు వచ్చినప్పటికీ తిరస్కరించాను. అయితే నా చుట్టూ ఉన్నవారు, మా కుటుంబ సభ్యుల ఒత్తిడితో 'మల్లీశ్వరి' చిత్రంలో నటించాల్సి వచ్చింది. ఆ సినిమా చేయడం నా కెరీర్‌లో తీసుకున్న తప్పుడు నిర్ణయం అని ఫీల్ అయ్యేదాన్ని. అయితే.. 'మల్లీశ్వరి' చిత్రంలో పనిచేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో మంచివారు. నా అసంతృప్తి సినిమా బృందంపై కాదు, ఆ పాత్రలో నటించంపై' అని చెప్పుకొచ్చింది. ఇక మల్లీశ్వరి తర్వాత మరో సినిమాలో కనిపించని స్మిత.. సిద్ధార్థ్ హీరోగా వచ్చిన 'ఆట' చిత్రంలో 'హేలో హేలో' అనే ప్రత్యేక గీతంలో డ్యాన్స్ చేసి ప్రేక్షకులను అలరించారు.



సినిమాలకు కీ రోల్ అవుతున్నాం

కథానాయకుడి చుట్టూ తిరిగే సినిమాల్లో నాయికల పాత్రల స్థాయి ఏ విధంగా ఉంటుందో శ్రీనిధి స్పష్టంగా విశ్లేషించారు. సిద్ధార్థ్ కన్నన్‌తో జరిపిన ఓ ఇంటర్వ్యూలో శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ.. -చిత్ర పరిశ్రమలో కథానాయకుడి ప్రాధాన్యతను బట్టి ఇతర పాత్రల తీరుతెన్నులు మారుతాయన్నారు . సినిమాలో హీరో కేంద్ర బిందువుగా ఉన్నప్పుడు కథలో ఇతర నటీనటులందరూ కేవలం ఆ హీరో పాత్రకు అనుబంధంగా మాత్రమే మారిపోతారు. హీరో చుట్టూ కథ తిరిగేటప్పుడు నాయికల పాత్రలు సహజంగానే వెనుకబడిపోతాయన్నారు. అయితే ప్రతీ సినిమాలోనూ ఇదే పరిస్థితి ఉండదని కూడా వెల్లడించారు. చిత్ర పరిశ్రమలో హీరోయిన్లకే పూర్తి ప్రాధాన్యం ఇచ్చే కథాంశాలు, సినిమాలు కూడా వస్తున్నాయని అది పూర్తిగా ఎంచుకునే కథ , దర్శకుడి ఆలోచనా విధానంపైనే ఆధారపడి ఉంటుందన్నారు. హీరో సెంట్రిక్ సినిమాల్లో పరిమితులు ఉన్నా? మహిళా ప్రాధాన్య చిత్రాల్లో నటీనటులకు ప్రతిభను చాటుకునే పూర్తి అవకాశం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలోనే -కేజీఎఫ్- డ్రామాలో తాను పోషించిన రీనా దేశాయ్ పాత్ర గురించి విశ్లేషించింది. అంతటి కథానాయక ప్రాధాన్యం ఉన్న సినిమాలో తన పరిమితులు తనకు తెలుసని పేర్కొన్నారు. అలాంటి బిగ్ క్యాన్వాస్ చిత్రాల్లో హీరో మాసిజం, యాక్షన్ సీన్లకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని అయితే ఆయా కథలకు అలాంటి సమతుల్యత అవ సరమని అభిప్రాయపడ్డారు. స్క్రీన్ టైమ్ .. పాత్ర నిడివి కంటే అంత పెద్ద సినిమాలో భాగమవ్వడం , ప్రేక్షకుల్లో బలమైన ముద్ర వేయడమే ఒక నటిగా ముఖ్యమన్నారు.

రొనాల్డోపై పోర్చుగల్ సమాఖ్య క్రమశిక్షణ చర్యలు



పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డోకు ఎదురుదెబ్బ తగిలింది. జాతీయ జట్టు శిబిరం నుంచి ముందుగానే వెళ్లిపోవడంతో పోర్చుగీస్ ఫుట్‌బాల్ సమాఖ్య (ఎఫ్‌పీఎఫ్) అతడిపై క్రమశిక్షణ చర్యలు ప్రారంభించింది. ఈ కేసును అత్యవసరంగా విచారించాలని నిర్ణయించింది. అయితే, రొనాల్డోకు ఎలాంటి శిక్ష విధించాలనే దానిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. 41 ఏళ్ల రొనాల్డో.. డెన్మార్క్‌తో నేషన్స్ లీగ్ మ్యాచ్‌కు ముందు జట్టు శిబిరాన్ని వీడాడు. జట్టులో తనకు ఎంతసేపు ఆడే అవకాశం ఇవ్వాలనే విషయంలో కోచ్ జార్జ్ జీసస్‌తో విభేదాలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై అక్టోబర్ 9న క్రమశిక్షణ విచారణ ప్రారంభించినట్లు ఎఫ్‌పీఎఫ్ తెలిపింది. తొలుత రొనాల్డోపై తాత్కాలిక సస్పెన్షన్ విధించగా, ఆ తర్వాత మరో చర్య తీసుకున్నట్లు వెల్లడించింది. విచారణ పూర్తయ్యే వరకు వివరాలను బయటపెట్టబోమని స్పష్టం చేసింది. తాను జట్టు శిబిరం నుంచి వెళ్లిపోవడంపై రొనాల్డో ఇప్పటికే సహచర ఆటగాళ్లకు, పోర్చుగల్ అభిమానులకు క్షమాపణలు చెప్పాడు. తన తప్పునకు తగిన శిక్ష విధించాలని ఫుట్‌బాల్ సమాఖ్యను కోరాడు. జట్టు కెప్టెన్ అయినంత మాత్రాన చర్యల నుంచి మినహాయింపు ఉండకూడదని స్పష్టం చేశాడు. నార్వేతో జరిగిన నేషన్స్ లీగ్ మ్యాచ్‌లో పోర్చుగల్ 2-1తో గెలిచింది. అయితే, ఆ మ్యాచ్‌లో రొనాల్డోకు ఆడే అవకాశం రాలేదు. తనకు 30 నిమిషాలు ఆడే అవకాశం ఇస్తానని కోచ్ చెప్పి, ఆ తర్వాత మాట మార్చారని రొనాల్డో ఆరోపించాడు. అలాంటి ఒప్పందం ఏదీ లేదని కోచ్ ఖండించాడు. మరోవైపు, క్లబ్ ఫుట్‌బాల్‌లో రొనాల్డో మళ్లీ సత్తా చాటాడు. అల్ నస్ర్ తరఫున దిరియా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గోల్ చేసి, తన కెరీర్ గోల్స్ సంఖ్యను 980కి చేర్చాడు. ఈ మ్యాచ్‌లో అల్ నస్ర్ 3-0తో విజయం సాధించింది. ఇప్పుడు పోర్చుగల్ సమాఖ్య విచారణలో ఎలాంటి నిర్ణయం వస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.



భారత్ బిగ్ బాష్ టికెట్లు వచ్చేశాయ్!

క్రికెట్ అభిమానులకు సరికొత్త అనుభూతిని పంచేందుకు ఆస్ట్రేలియాకు చెందిన ప్రతిష్ఠాత్మక 'బిగ్ బాష్ లీగ్' (బీబీఎల్) తొలిసారిగా భారత్‌లో అడుగుపెడుతోంది. బీబీఎల్ 16వ సీజన్ ఆరంభ మ్యాచ్‌కు చెన్నైలోని ప్రఖ్యాత ఎంఏ చిదంబరం స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. డిసెంబర్ 12న మెల్‌బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కార్చర్స్ జట్ల మధ్య జరగనున్న ఈ చారిత్రక మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ల అమ్మకాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. భారత్‌లోని అభిమానుల కోసం 'డిస్ట్రిక్ట్ బై జొమాటో' వెబ్‌సైట్‌లో తొలి విడత టికెట్లను అందుబాటులో ఉంచారు. రానున్న రోజుల్లో మరిన్ని టికెట్లను విడుదల చేయనున్నారు. ఆస్ట్రేలియా నుంచి వచ్చే అభిమానుల కోసం 'క్రికెట్ ఆస్ట్రేలియా ట్రావెల్ ఆఫీస్' (సీఏటీఓ) ప్రత్యేకంగా అంతర్జాతీయ ట్రావెల్ ప్యాకేజీలను కూడా ప్రకటించింది. ఇందులో మ్యాచ్ టికెట్లు, బీబీఎల్ మర్చండైజ్‌తో పాటు 4 లేదా 12 రోజుల పర్యటన వివరాలు ఉన్నాయి. గత మే నెలలో చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరిగిన ఐపీఎల్ 2026 మ్యాచ్ కోసం ఐదుగురు సభ్యుల క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ప్రతినిధి బృందం చెన్నైకి వచ్చింది. బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్‌తో కలిసి వారు మ్యాచ్‌ను వీక్షించారు. ఆ పర్యటన సందర్భంగా బీబీఎల్ ఆరంభ మ్యాచ్‌ను చెన్నైలో నిర్వహించాలని సీఏ ప్రతిపాదించగా, బీసీసీఐ అంగీకరించింది. కాగా, పెర్త్ స్కార్చర్స్ జట్టు బీబీఎల్ లో అత్యధికంగా ఆరుసార్లు టైటిల్ గెలిచి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. ఈ చారిత్రక మ్యాచ్‌పై క్రికెట్ ఆస్ట్రేలియా బిగ్ బాష్ లీగ్స్ ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ అలిస్టర్ డాబ్సన్ మాట్లాడుతూ.. "కిక్కిరిసిన స్టేడియం మధ్య జరిగే మ్యాచే బీబీఎల్ కు అసలైన అందం. ఆ అనుభూతిని చెన్నై అభిమానులకు అందించబోతున్నాం. బ్యాటర్ల విధ్వంసం, మైదానంలో నాటకీయత, ప్రపంచ స్థాయి వినోదంతో అభిమానులకు ఇదొక ప్రత్యేకమైన అనుభవాన్ని ఇస్తుంది" అని అన్నారు. భారత్‌లో ఈ మ్యాచ్‌కు అద్భుతమైన డిమాండ్ ఉందని, డిసెంబర్ 12న స్టేడియం పూర్తిగా నిండిపోతుందని అంచనా వేస్తున్నట్లు డాబ్సన్ తెలిపారు. ఆస్ట్రేలియా అభిమానులు కూడా ఈ చారిత్రక క్షణంలో భాగం కావాలని, ఇదొక జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశమని ఆయన పిలుపునిచ్చారు. ఈ మ్యాచ్‌ను ఆస్ట్రేలియాలో సెవెన్ నెట్‌వర్క్, ఫాక్స్ క్రికెట్ ప్రసారం చేయనుండగా, భారత్‌లోని కోట్లాది మంది అభిమానుల కోసం జియోస్టార్ ప్రత్యక్ష ప్రసారం అందించనుంది.



మళ్లీ పరుగుల వరదేనా?

భారత బౌలర్లకు మరో అగ్నిపరీక్ష.. మూడో టీ20కి ఇండోర్‌లో రంగం సిద్ధం

హోప్, రూథర్‌ఫోర్డ్ భీకర ఫామ్

శ్రేయస్ అయ్యర్ తిరిగి ఫామ్‌లోకి

సంజూ శాంసన్ కూడా సత్తా చాటాడు

బౌలర్ల ప్రదర్శనపైనే భారత్ ఆశలు

భారత్, వెస్టిండీస్ మధ్య మరో హైస్కోరింగ్ మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. ఇప్పటికే రెండో టీ20లో పరుగుల వరద పారగా.. ఇప్పుడు మూడో టీ20లోనూ బ్యాటర్లదే ఆధిపత్యం కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియం చిన్న బౌండరీలు, బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్ ఉండటంతో బౌలర్లకు మరోసారి కఠిన పరీక్ష ఎదురుకానుంది. ఆదివారం రాత్రి 7 గంటలకు ఈ మ్యాచ్ జరగనుంది. రాంచీలో జరిగిన రెండో టీ20లో ఇరు జట్లు కలిపి ఏకంగా 501 పరుగులు చేశాయి. తొలుత భారీ స్కోరు చేసిన భారత్‌ను వెస్టిండీస్ దీటుగా ఎదుర్కొంది. 250 పరుగుల లక్ష్యాన్ని మరో ఓవర్ మిగిలి ఉండగానే ఛేదించి సంచలన విజయం సాధించింది. దీంతో భారత బౌలింగ్ వైఫల్యాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. కోచ్ గౌతమ్ గంభీర్ కూడా బౌలర్ల ప్రదర్శనపై దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇండోర్ పిచ్ కూడా బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుందని అంచనా. చిన్న బౌండరీలకు తోడు మంచు ప్రభావం కూడా మ్యాచ్‌పై కీలక పాత్ర పోషించనుంది. దీంతో బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్ తప్పకుండా బంతులు వేయాల్సి ఉంటుంది. ఫీల్డింగ్‌లోనూ చిన్న తప్పిదాలకు అవకాశం ఇవ్వకూడదు. రాంచీలో భారత పేసర్ మయాంక్ యాదవ్ పవర్‌ప్లేలో మూడు వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. అయితే షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ ఇచ్చిన సులభమైన క్యాచ్‌ను వదిలేయడం భారత్‌కు భారంగా మారింది. ఆ సమయంలో 18 బంతుల్లో 38 పరుగులతో ఉన్న రూథర్‌ఫోర్డ్.. ఆ తర్వాత 37 బంతుల్లో 84 పరుగులు చేసి చెలరేగాడు. ఏడు సిక్సర్లు, ఏడు ఫోర్లతో విరుచుకుపడ్డాడు. కెప్టెన్ షాయ్ హోప్‌తో కలిసి 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. హోప్ కూడా అజేయ శతకంతో జట్టును గెలిపించాడు. ఈ సిరీస్‌లో హోప్ ఇప్పటికే రెండు సెంచరీలు సాధించడంతో భారత బౌలర్లకు అతడిని త్వరగా ఔట్ చేయడం కీలకం. మయాంక్‌కు అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, శివమ్ దూబే, నమన్ ధీర్ నుంచి సహకారం అవసరం. మరోవైపు భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తిరిగి ఫామ్‌లోకి రావడం జట్టుకు సానుకూలాంశం. ఇండోర్‌లో అజేయంగా 102 పరుగులు చేసిన అతడు.. రాంచీలో 18 బంతుల్లోనే 40 పరుగులు సాధించాడు. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ కూడా 41 బంతుల్లో 82 పరుగులతో ఫామ్ అందుకున్నాడు. దీంతో యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి తుది జట్టులో అవకాశం రావడం కష్టంగా కనిపిస్తోంది. వెస్టిండీస్ మాత్రం రూథర్‌ఫోర్డ్, హోప్ ఫామ్‌తో ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగనుంది. రోస్టన్ చేజ్ కూడా రెండో టీ20లో మూడు వికెట్లు తీసి సత్తా చాటాడు. ఈ నేపథ్యంలో మూడో టీ20లో బ్యాటర్ల జోరు కొనసాగుతుందా? భారత బౌలర్లు పుంజుకుంటారా? అన్నది ఆసక్తికరంగా మారింది.





ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ నష్టం



ఐపీఎల్‌లో వివాదాస్పదంగా మారిన 'ఇంపాక్ట్ ప్లేయర్' నిబంధనపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) బ్యాటింగ్ కోచ్, మెంటార్ దినేశ్ కార్తీక్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. ఈ నిబంధన వల్ల భారత క్రికెట్‌కు ఆల్ రౌండర్లు కరువవుతున్నారని అంగీకరిస్తూనే, ప్రస్తుత ఐపీఎల్ సైకిల్ ముగిసే 2027 వరకు దీనిని కొనసాగించాలని అభిప్రాయపడ్డాడు. మెగా వేలం తర్వాత ఏర్పడిన సైకిల్ మధ్యలో ఈ నిబంధనను తొలగించడం సరికాదని స్పష్టం చేశాడు. 'క్రిక్‌బజ్'తో మాట్లాడుతూ దినేశ్ కార్తీక్ ఈ విషయంపై తన అభిప్రాయాలను పంచుకున్నాడు. "2025 మెగా వేలం తర్వాత జట్లు ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనను దృష్టిలో ఉంచుకునే తమ కూర్పును సిద్ధం చేసుకున్నాయి. ఇప్పుడు హఠాత్తుగా ఈ నిబంధనను తొలగిస్తే, కొన్ని జట్లకు అన్యాయం జరుగుతుంది. 12 మంది ఆటగాళ్లతో వ్యూహాలు రచించిన జట్ల కన్నా, 11 మందితో బలంగా ఉండే జట్లకు ఇది అనైతిక ప్రయోజనం చేకూరుస్తుంది. అందుకే ఈ సైకిల్ ముగిసే వరకు దీనిని కొనసాగించడమే సరైనది" అని ఆయన వివరించాడు. అయితే, 'ఇంపాక్ట్ ప్లేయర్' నిబంధనపై కార్తీక్ విమర్శలు కూడా చేశాడు. "ఈ రూల్ వచ్చిన కొత్తలో హై-స్కోరింగ్ మ్యాచ్‌లు, హోరాహోరీ ఛేజింగ్‌లతో ఆసక్తికరంగా అనిపించింది. కానీ గత సీజన్‌లో ఆ జోరు తగ్గింది. చాలా మ్యాచ్‌లు ఏకపక్షంగా ముగిశాయి. ఈ నిబంధన దాని ప్రభావాన్ని క్రమంగా కోల్పోతోంది. ముఖ్యంగా దీనివల్ల భారత జట్టుకు నాణ్యమైన ఆల్ రౌండర్లు లభించే అవకాశాలు తగ్గిపోతున్నాయి" అని కార్తీక్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఏదైనా కొత్త నిబంధనను ఐపీఎల్ సైకిల్ ప్రారంభంలో తీసుకురావాలని, తొలగించాలనుకుంటే సైకిల్ ముగిశాక మాత్రమే చేయాలని సూచించాడు. "నిజానికి ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను కూడా సైకిల్ మధ్యలోనే తీసుకొచ్చారు. ఇప్పుడు దానిని మళ్లీ మధ్యలోనే తీసేయడం అస్సలు అర్థవంతం కాదు. అందుకే 2027 వరకు దీనిని కొనసాగించి, ఆ తర్వాత దానిపై సమీక్ష జరపడం ఉత్తమం" అని దినేశ్ కార్తీక్ చెప్పుకొచ్చాడు.



మళ్లీ భారత్‌కు ఆడకపోయినా నష్టం లేదు

టీమిండియాలో చోటు దక్కకపోవడంపై సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ కీలక వ్యాఖ్యలు చేశాడు. భారత జట్టుకు మళ్లీ ఆడే అవకాశం రాకపోతే అది తనకు నష్టం కాదని స్పష్టం చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో తన అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడంపైనే దృష్టి పెట్టినట్లు తెలిపాడు. న్యూజిలాండ్ పర్యటనకు భారత టీ20 జట్టును ప్రకటించిన సెలెక్టర్లు.. నాలుగేళ్ల తర్వాత భువనేశ్వర్ కుమార్‌కు అవకాశం ఇచ్చారు. అయితే షమీకి మాత్రం చోటు దక్కలేదు. 2023 వన్డే ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో కీలక పాత్ర పోషించిన షమీ.. చివరిసారిగా 2025 మార్చిలో భారత్ తరఫున ఆడాడు. గాయాల నుంచి కోలుకుని దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నా జాతీయ జట్టులోకి ఎంపిక కావడం లేదు. భువనేశ్వర్‌కు అవకాశం రావడంపై స్పందించిన షమీ.. అతడికి మంచి అవకాశం దక్కిందని చెప్పాడు. అయితే అతడి ఎంపికతో తనకు సంబంధం లేదన్నాడు. ఎక్కడ ఆడే అవకాశం వచ్చినా తన అత్యుత్తమ ప్రదర్శన ఇస్తానని తెలిపాడు. ప్రస్తుతం రంజీ ట్రోఫీ మ్యాచ్‌పైనే తన దృష్టి ఉందని చెప్పాడు. గత రెండుమూడేళ్లుగా బాగా ఆడుతున్నా.. బెంగాల్ తరఫున తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నా.. భారత జట్టులో చోటు దక్కడం లేదని పేర్కొన్నాడు. మరోవైపు, భారత మాజీ క్రికెటర్ వసీం జాఫర్ షమీకి మద్దతుగా నిలిచాడు. అతడిని టెస్టు, వన్డే జట్లలోకి తీసుకోవాలని సూచించాడు. ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ షమీ లాంటి నాణ్యమైన బౌలర్‌ను పక్కనపెట్టడం సరికాదన్నాడు. బుమ్రా, షమీ, సిరాజ్ తన తొలి ఎంపికలని చెప్పాడు. టెస్టు జట్టులో షమీ పునరాగమనాన్ని చాలాకాలంగా ఎదురుచూస్తున్నానని తెలిపాడు. మరోసారి అతడికి అవకాశం దక్కకపోతే భారత జట్టులోకి తిరిగొచ్చే మార్గం మూసుకుపోవచ్చని అభిప్రాయపడ్డాడు.

ఈవార్తలు
ప్రజావాణి
ఆదివారం 11-10-2026, జగిత్యాల
www.evarthalu.com
ఈవార్తలు



అది 2021, జూన్ 25.. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అనుముల రేవంత్ రెడ్డిని పీసీసీ చీఫ్‌గా ప్రకటించిన రోజు. ఆ రోజు మధ్యాహ్నం 3 గంటల సమయంలో, జర్నలిస్టుగా పనిచేస్తున్న నేను వృత్తిరీత్యా ఆఫీస్‌కు వెళ్తుంటే.. ప్రగతి భవన్ (ప్రస్తుత ప్రజాభవన్) వద్ద కాంగ్రెస్ జెండాతో కూడిన ఒక క్వాలిస్ నన్ను దాటేసి పంజాగుట్ట ఫ్లై ఓవర్‌పై నుంచి వెళ్లింది. ఆ వెహికల్‌లో కనిపించింది ఐదారుగురు మాత్రమే. వారికి ఎంత ధైర్యం..? కాంగ్రెస్ జెండాతో, అదీ ప్రగతి భవన్ ముందు నుంచి వెళ్లడానికి..? ఆ ధైర్యం పేరు.. రేవంతే కదా. ఆ మధ్య కాలంలో నేను కాంగ్రెస్ జెండా చూడటం భలే అనిపించింది. గులాబీ తోటలో చాలా రోజుల తర్వాత మూడు రంగుల జెండా కనిపించింది.


ఆ సందర్భమే అనుకున్నా.. రేవంత్ మెరుపు మెరిపిస్తాడని.

శ్రావణి వాణి

నిస్తేజమైన కాంగ్రెస్‌కు కొత్త కదలిక తీసుకొచ్చాడు..
బీఆర్ఎస్‌పై పిడికిలి ఎత్తి పార్టీని నిలబెట్టాడు..
పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపి, అండగా నిలబడ్డాడు..
అసమ్మతి వర్గాన్ని చేతిలో పెట్టుకొని సవారీ చేశాడు..
కేసీఆర్ లాంటి మహావృక్షాన్ని ఢీకొని సస్టేన్ అయ్యాడు..
కేసీఆర్‌నే పడగొట్టి, మూడు రంగుల జెండాను పాతాడు..
.. ఒక్కడే.. అదంతా చేసింది ఒక్కడే.. అదీ రేవంత్ రికార్డు!
సీఎం పదవి చేపట్టి మూడేళ్లు పూర్తి కాబోతున్నాయి.. కానీ,
ఇంతలో ఎంతో మార్పు.. ఒక్కడే ఒంటరి అయ్యేంతలా..!
అధికార పీఠంపై ఉండి కూడా ఏకాకిగా మిగిలేంతగా..!
రేవంత్ అనే ధైర్యంపైనే అసంతృప్తి పెరుగుతున్నంతగా..!
ప్రతిపక్షం దాడి చేస్తే తోడుగా ఎవరూ నిలబడనంతగా..!

చుట్టూ మంచిమార్బలం ఉన్నా..
అస్త్రశస్త్రాలు అమ్ముల పొదిలో ఉన్నా..
అధికార పీఠంపై ఆసీనుడై ఉన్నా..
అనుచరగణం అండగా కనిపిస్తున్నా..
ఆరోపణల అస్త్రాలు ప్రత్యర్థులు సంధిస్తుంటే..
అడ్డుకునే అరుదైన గొంతుక ఒక్కటీ లేదేం..?
మంత్రివర్గం పక్కనే ఉన్నా మద్దతు కనిపించదేం..

? రేవంత్ ఒక్కడే!



ఒకప్పుడు కాంగ్రెస్‌కు తెలంగాణలో అధికారం వస్తుందన్న ఆశలు అంతంతమాత్రమే. పార్టీకి పునరుజ్జీవం కావాలి. నాయకత్వంలో కొత్త ఊపు రావాలి. కార్యకర్తల్లో విశ్వాసం నింపాలి. అలాంటి సమయంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వచ్చారు. పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. అప్పటివరకు ఒకరకమైన నిస్తేజంలో ఉన్న పార్టీలో జోష్ కనిపించింది. అధికార బీఆర్ఎస్‌పై పోరాటాన్ని ఉద్ధృతం చేశారు. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. నాడు పార్టీకి రేవంత్ ఒక ఆశాకిరణం. కానీ, నేడు అదే రేవంత్ అధికార పీఠంపై ఉండి కూడా ఒంటరిగా మిగిలిపోతున్నారు.

నాడు పీసీసీ అధ్యక్షుడిగా ఆయన ఒక్కడే అన్నట్లుగా పోరాడారు. నేడు ముఖ్యమంత్రిగా కూడా ఆయనే ఒంటరిగా సమాధానాలు చెప్పుకోవాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడుతోంది? పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి చూపిన పట్టుదల, నాయకులను ఏకతాటిపైకి తీసుకొచ్చిన రాజకీయ చతురత.. అధికారంలోకి వచ్చాక ఎందుకు కనిపించడం లేదు? ఒకప్పుడు రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్‌కు భవిష్యత్తు ఉందని భావించిన శ్రేణుల్లోనే ఇప్పుడు అసంతృప్తి ఎందుకు పెరుగుతోంది? అధికారంలో ఉన్న కాంగ్రెస్, మరీ ముఖ్యంగా రేవంత్ తనకు తాను వేసుకోవాల్సిన ప్రశ్నలు..!

ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయాల్లో అధికార పక్షంపై ప్రతిపక్షం దాడి చేయడం సహజం. అయితే, ఆ ఆరోపణలకు అధికార పార్టీ నుంచి వచ్చే సమాధానాలు, వాటిని తిప్పికొట్టే తీరు ప్రభుత్వ రాజకీయ బలాన్ని ప్రతిబింబిస్తాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు వచ్చినప్పుడు పార్టీ నాయకత్వం, మంత్రులు, ముఖ్యనేతలు సమన్వయంతో స్పందించడం సాధారణ రాజకీయ పద్ధతి. కానీ, తెలంగాణలో ఇప్పుడు కనిపిస్తున్న దృశ్యం అందుకు భిన్నంగా ఉంది. బీఆర్ఎస్ ఆరోపణలను ఖండిస్తూ మంత్రులు బలంగా ముందుకు రావడం లేదు. ఆరోపణలు తప్పని చెప్పి ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యతను ఎవరూ భుజానికెత్తుకోవడం లేదు. ముఖ్యమంత్రి ఒక్కడే ప్రతిపక్ష విమర్శలను ఎదుర్కొంటున్నట్లుగా కనిపిస్తుంటే, మిగిలిన నాయకత్వం ఎక్కడ ఉంది? ఒక ప్రభుత్వంలో మంత్రులు కేవలం తమ శాఖల నిర్వహణకే పరిమితం కాలేరు. ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలకు వివరించడం, విధానాలను సమర్థించడం, ప్రతిపక్షం లేవనెత్తిన అంశాలకు వాస్తవాలతో సమాధానమివ్వడం కూడా వారి బాధ్యతలే. సీఎంకు రాజకీయంగా అండగా నిలవడం అంటే ప్రతి విషయంలోనూ ఆయనను గుడ్డిగా సమర్థించడం కాదు. ఆరోపణల్లో వాస్తవం లేదనుకుంటే ఆధారాలతో ఖండించాలి. తప్పులుంటే సరిదిద్దాలి. కానీ, మౌనం వహిస్తే మాత్రం రాజకీయంగా నష్టం తప్పదు.



శ్రావణ్ కుమార్ బొమ్మకంటి
ఎడిటర్, ఎంటెక్, ఎల్ఎల్బీ
9581291919, 9441291919

రేవంత్ చేసిన, చేస్తున్న తప్పులూ ఉన్నాయ్. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఆషామాషీ విషయం కాదు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలన తర్వాత ప్రజల్లో మార్పు ఆకాంక్ష పెరిగింది. ఆ ఆకాంక్షను కాంగ్రెస్‌కు అనుకూలంగా మలచడంలో రేవంత్ పాత్ర కీలకం. ప్రజల్లోకి వెళ్లడం, ప్రభుత్వ వ్యతిరేకతను రాజకీయంగా ఉపయోగించుకోవడం, పార్టీ శ్రేణులను కదిలించడం వంటి అంశాల్లో ఆయన ముందుండి నడిపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే నమ్మకాన్ని బలపరిచారు. అయితే, ఎన్నికల ముందు ప్రజల్లో కలిగించిన ఆశలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతవరకు నిలబెట్టుకున్నారు? ప్రజలకు కావాల్సింది రాజకీయ ప్రత్యర్థులపై నిరంతర విమర్శలు కాదు. తమ సమస్యలకు పరిష్కారాలు. వ్యవసాయానికి భరోసా, యువతకు ఉపాధి, మహిళలకు ఆర్థిక వెసులుబాటు, ఉద్యోగులకు నమ్మకం, సామాన్యులకు మెరుగైన జీవన పరిస్థితులు కావాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వ పథకాల ఫలితాలు ప్రజల అనుభవంలో కనిపించాలి. కానీ, ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి బహిరంగంగా కనిపిస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారం కంటే గత ప్రభుత్వంపై విమర్శలకే ముఖ్యమంత్రి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం అతి పెద్ద తప్పు. కేసీఆర్‌ను విమర్శించడం ద్వారా కొంతకాలం రాజకీయ చర్చను నడిపించవచ్చు. కానీ, ప్రజల జీవితాల్లో ఎదురవుతున్న సమస్యలను ఆ విమర్శలు పరిష్కరించలేవు. ఇదీ రేవంత్ ఒంటరి అవుతుండటానికి మరో కారణం. రేవంత్ తన పగ తీర్చుకోవడానికే సీఎం పీఠం ఎక్కాడు.. కేసీఆర్‌ను తిట్టి స్వీయ సంతృప్తి పొందుతున్నాడని కాంగ్రెస్ వర్గాల్లోనూ చర్చ మొదలైంది. ఆ చర్చ.. మంత్రుల స్థాయిలోనూ జరుగుతోందన్నది నగ్న సత్యం.

సీతక్క వంటి సన్నిహితురాలిగా భావించే నాయకురాలి నుంచి కూడా రేవంత్‌పై వచ్చే విమర్శల విషయంలో ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదు. వ్యక్తిగతంగా ఎవరు ఎక్కడ ఉన్నారన్నదానికంటే ముఖ్యమైన అంశం.. ముఖ్యమంత్రిని లక్ష్యంగా చేసుకున్న రాజకీయ దాడిని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ సమిష్టి నాయకత్వం చురుగ్గా ఉందా? లేదా? అన్నదే. ముఖ్యమంత్రి భజన చేసే కొందరు ఛోటా నాయకులు మీడియా ముందు మాట్లాడుతున్నా, వారి ప్రకటనలు ఏమాత్రం ప్రభావం చూపడం లేదు. పార్టీలోని పెద్ద నాయకుల మౌనం మధ్య చిన్న నాయకులు తేలిపోతున్నారు. ప్రభుత్వంలో మంత్రులు ముఖ్యమంత్రి సహచరులు మాత్రమే కాదు. ప్రజలకు జవాబుదారీగా ఉండే బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు. తమ శాఖల పనితీరును మెరుగుపరచడంతోపాటు ప్రభుత్వంపై ఏర్పడుతున్న వ్యతిరేక అభిప్రాయాలను తొలగించాల్సిన బాధ్యత కూడా వారిపై ఉంటుంది. ముఖ్యమంత్రి ఎదుర్కొంటున్న రాజకీయ సవాళ్లను సమష్టిగా ఎదుర్కోవాలి. కానీ, మంత్రుల్లో ఆ స్థాయి ప్రతిస్పందన కనిపించడం లేదు.

ముఖ్యమంత్రి ఒక్కరే పార్టీని నడపలేరు. ప్రభుత్వం, పార్టీ, మంత్రివర్గం, శాసనసభ్యులు, కార్యకర్తలు.. అందరూ ఒకే లక్ష్యంతో పనిచేసినప్పుడే రాజకీయంగా స్థిరత్వం ఏర్పడుతుంది. ఎన్నికల విజయానికి కారణమైన నాయకుడి చుట్టూ మిగిలిన నాయకత్వం పదవుల కోసం మాత్రమే చేరితే, కష్టసమయంలో ఆ నాయకుడు ఒంటరిగా మిగిలే ప్రమాదం ఉంటుంది. నేడు రేవంత్ విషయంలో కనిపిస్తున్న రాజకీయ దృశ్యాన్ని ఈ కోణంలోనే పరిశీలించాలి. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రేవంత్ తన చుట్టూ పార్టీని లీడ్ చేసే పరిస్థితిని సృష్టించుకున్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తన చుట్టూ సమర్థంగా పనిచేసే బృందాన్ని నిర్మించగలిగారా? మంత్రులు, పార్టీ నాయకులు, శాసనసభ్యులు ప్రభుత్వా నికి రక్షణగా నిలుస్తున్నారా? ప్రజల్లో పెరుగు తున్న అసంతృప్తిని గుర్తించి దాన్ని తగ్గిం చేందుకు చర్యలు తీసుకుంటున్నారా? అం టే.. లేదని స్పష్టం అవుతోంది. అధికారం ఉన్నా రేవం త్ ఇప్పుడూ ఒక్కడే.. కాదు కాదు ఒంటరి.

చివరగా..

కేసీఆర్‌పై తిట్లు రేవంత్‌ను నిలబెట్టవు..
వ్యక్తిగత కక్షలు సహచరుల సాయం అందించవు..
ప్రత్యర్థులపై విమర్శలు అధికారం నిలబెట్టవు..
ప్రజల కష్టాలు తీర్చకపోతే నాయకుడిగా గుర్తించవు..
నాడు పోరాటం రేవంత్‌కు బలం..!
నేటి పాలనే ఆయనకు కొలమానం..!!

రచయితలకు ఆహ్వానం!

సమాజాన్ని మేల్కొల్పుదామా..
యువతకు మార్గం చూపుదామా..
విద్యార్థులకు మార్గదర్శనం చేద్దామా..
న్యాయ, వైద్య సలహాలు చెబుదామా..
వ్యాపార మెలకువలు నేర్పుదామా..
మీ జ్ఞానాన్ని పంచే ఆలోచనతో ఉన్నారా..

అయితే, మీ రచనలకు పదును పెట్టండి..
మీ అభిప్రాయాలను రాతగా మార్చండి..
'ప్రజావాణి' వేదికగా ప్రజలకు దగ్గరవ్వండి..
నేటి 'ఈవార్తలు' పత్రికతో మమేకమవ్వండి..
కథలు, కవితలు, వ్యాసాలు ఏవైనా..
మీ సొంత సమాచారం.. మీ బైలైన్‌తో..!



పంపాల్సిన చిరునామా:
మెయిల్: contact@evarthalu.com
వాట్సాప్ నంబర్: 9440455811

This newspaper is Owned and Published by **BOMMAKANTI SHRAVAN KUMAR** from H.No.4-36, Balwanthapoor, Mallial, Jagitial District, Telangana, 505452, Phone Number: 9440455811. Edited by **BOMMAKANTI SHRAVAN KUMAR** and Printed by M/s Kakatiya Printers at #2-24-96/9, Near Sri Krishna Pharma, Laxminarayana Nagar, Ida Uppal, Medchal Malkajgiri District, Telangana, 500039. PRGI REGD No.: TGTEL/25/A1385 . Corporate Office: #1-5-431/20/4, GS Pride, Plot No.4, Jonnabanda, Old Alwal, Medchal Malkajgiri District, Telangana, 500010. Landline: 040-35673004.